విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :39 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 3 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

- బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపు
- చైర్మన్ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా అందిన సందేశం
- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, ప్రాంగణంలో క్షుణ్ణ తనిఖీలు
- తనిఖీల్లో ఏమీ లభ్యం కాలేదని, ఉత్తుత్తిదేనని ప్రకటన


## భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం



- ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం: జపాన్ ప్రధాని
- భారత్– జపాన్ వార్షిక సదస్సులో కీలక ఒప్పందాలు
- స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో–పసిఫిక్‌కు ఉమ్మడి కట్టుబాటు
- ఖనిజాలు, బ్యాటరీలు, ఔషధాలు, బయోగ్యాస్ రంగాల్లో సహకారం

## డబుల్ డిజిట్ గ్రోత్‌తో రాష్ట్రం దూసుకుపోతోంది

- దేశ ఆర్థిక విప్లవానికి ఏపీ నాయకత్వం వహించాలనేదే మా లక్ష్యం
- శ్రీసిటీలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీని ప్రారంభించిన మంత్రి లోకేశ్
- ఏపీ యువతకు శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఒక గొప్ప వరం
- విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్న లోకేశ్




**తిరుపతి**

తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు మంత్రి నారా లోకేశ్ శ్రీసిటీలో పర్యటించారు. ఉదయం తిరుమల శ్రీవారి దర్శనానంతరం శ్రీసిటీకి చేరుకున్న ఆయనకు జిల్లా అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని లోకేశ్ ప్రారంభించారు. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం

వివరాలు 2లో..

# మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ



- గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమం: సీఎం చంద్రబాబు
- వీబీ జీరామ్‌జీ పథకంపై ప్రధాని మోదీని అభినందించాలన్న చంద్రబాబు
- గతంలో ఉపాధి హామీని రాయలసీమ నుంచే ప్రారంభించారని, మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని గుర్తుచేసిన సీఎం
- ఉపముఖ్యమంత్రి పవన్ నాయకత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతాయి
- కొత్త ఆలోచనలు, విధానాలతో సమాజానికి మేలు చేసేలా సంకల్పించారు

**అమరావతి**

వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని, ఇది గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమమని సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ ప్రారంభోత్సవం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు? మాట్లాడుతూ మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు. వీబీ జీరాంజీ కోసం కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్ర వాటా 4 వేల కోట్లు మొత్తం 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం వివరించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు. పని రోజులు వంద నుంచి 125 రోజులకు పెంచడం సంతోషించే విషయమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వీబీ జీరామ్‌జీ కింద ఏ అభివృద్ధి పని అయినా చేసుకోవచ్చని భూసార పరిరక్షణ, రహదారులు, డ్రెయినేజీలు

వివరాలు 2లో..



## పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి

- భారత్– జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ
- భారత్– జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త పుంతలు
- ఏఐ, రక్షణ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందాలు
- సాంకేతికతను మూలస్తంభంగా అభివర్ణించిన ప్రధాని మోదీ


## అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

- మోదీకి కాంగ్రెస్ లేఖ– సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్
- కలకలం రేపుతోన్న అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు
- భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన కేసీ వేణుగోపాల్
- చోరీ హిందూ విశ్వాసానికి, మతానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణన



## గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

- వీబీజీరామ్ జీ కింద ఏపీలో రూ.12 వేల కోట్లు
- పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా వీబీ జీరామ్‌జీ పథకం అమలు
- గ్రామాల వికాసానికి ఎన్డీయే ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



**అమరావతి**

వీబీజీరామ్ జీ నిధులతో విజనరి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఓ మోడల్‌గా మారుస్తారని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. వీబీజీరామ్ జీ కింద వచ్చే 9 నెలల్లో ఏపీలో 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు చెప్పారు. గ్రామాల వికాసానికి ఎన్డీయే ప్రభుత్వం

వివరాలు 2లో..



## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం
- పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు
- ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ
- ఇప్పటికే తగ్గిన కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు

# గ్రామీణ ఉపాధి రంగంలో సరికొత్త విప్లవానికి నాంది



- పేదరిక నిర్మూలనలో భాగంగా వికసిత్ భారత్ జీరామ్‌జీ తీసుకొచ్చాం
- ఏపీ గ్రామీణాభివృద్ధికి కేంద్రం సహకారిస్తుందని, ప్రధాని మోదీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని తెలిపిన పవన్‌కల్యాణ్
- పేదరిక నిర్మూలనలో భాగంగా వికసిత్ భారత్ జీరామ్‌జీ తీసుకొచ్చాంమన్న పవన్

**అమరావతి**

పేదరిక నిర్మూలనలో భాగంగా వికసిత్ భారత్ జీరామ్‌జీ తీసుకొచ్చామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ కార్యక్రమం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లె వేదికగా నేడు ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ మాట్లాడుతూ ఏపీ గ్రామీణాభివృద్ధికి కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఉపాధి

వివరాలు 2లో..



## తుది దశకు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

- 99 శాతం చర్చలు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి
- టారిఫ్ ప్రయోజనాలపై చట్టపరమైన అంశమే చివరి అడ్డంకి అని వెల్లడి
- చైనా, ఆగ్నేయాసియా దేశాల కన్నా భారత్‌కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

## నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో భారీ మార్పులు?!

- విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యం
- ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచన

# మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ

-మొదటిపేజీ తరువాయి

నిర్మించుకోవచ్చని సీఎం సూచించారు. దొంగ లెక్కలు రాసుకోవడానికి వీలు లేకుండా డిజిటల్ విధానం తెచ్చామన్నారు. పారదర్శకత కోసం రియల్‌టైమ్ మానిటరింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. 'ఓటమి ఎరుగని నాయకుడు శివరాజ్‌సింగ్. ప్రజల మనిషి, అందరి మామ. ఏం అడిగినా వరాలిచ్చే కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్. వీబీ జీరామ్‌జీ పథకంపై ప్రధాని మోదీని అభినందించాలి, గతంలో ఉపాధి హామీని రాయలసీమ నుంచే ప్రారంభించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటాం.'



**ఆ ఘనత పవన్‌దే**

ఉపముఖ్యమంత్రి పవన్ నాయకత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతాయని సీఎం తెలిపారు. కొత్త ఆలోచనలు, విధానాలతో సమాజానికి మేలు చేసేలా సంకల్పించారని అన్నారు. 2024 ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13226 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన ఘనత పవన్‌ది సీఎం చంద్రబాబు వివరించారు. 7 వేల కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటితొట్టెలు నిర్మించారన్నారు. కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేసిన ఘనత పవన్‌కల్యాణ్‌దని సీఎం గుర్తుచేశారు.

**రాయలసీమ - రతనాల సీమగా**

కోడూరు-వెంకటగిరి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బస్టాండ్ ఏర్పాటు ఆమోదం తెలిపారు. హార్టీకల్చర్ హబ్‌కు మదనపల్లెలో త్వరలోనే పునాది వేస్తున్నట్లు స్పష్టం చేశారు. గాలేరు-నగరి కాల్వ కోడూరుకు తీసుకొచ్చే బాధ్యత మాదని సీఎం భరోసా ఇచ్చారు. జలధార ద్వారా భూగర్భ జలాలను పెంచుకునేలా సంకల్పించామన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖకు రైల్వే జోన్ సాధించామని ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని తెలిపారు.

మన రాజధాని అమరావతే: నరేగాలో 90-10 శాతం ఉండేదని, ఇప్పుడు రాష్ట్ర వాటా 40 శాతం ఉందని గడిచిన ప్రభుత్వ హయాంలో నిధులన్నీ దారి మళ్లించారని సీఎం ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఉంది జాగ్రత్తగా ఉండాలని సీఎం ప్రజలకు సూచించారు. ఆ పార్టీ 'రోజుకో మాట మాట్లాడుతోంది. గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఎన్నికలు అయిపోయాక మావిగన్ అంటున్నారు. మన రాజధాని అమరావతే అది దేవతల రాజధాని. అమరావతి రాజధానికి కేంద్రం సహకరిస్తోంది' అని చంద్రబాబు నాయుడు అన్నారు.

**అప్పుడొక మాట ఇప్పుడొకటి**

గత ప్రభుత్వ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పాలకులు నిర్వీర్యం చేసిన 93 కేంద్ర పథకాలను తాము అధికారంలోకి రాగానే పునరుద్ధరించామని ఆయన తెలిపారు. జల్ జీవన్ మిషన్ సహా వివిధ పథకాలకు రూ. 28 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదని తేల్చి చెప్పారు. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోందని వైఎస్సార్సీపీపై విరుచుకుపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలోనే మాట నిలుపుకున్నామన్నారు. గొడ్డలి పార్టీ ఎన్నికల ముందు ఓ మాట, అయ్యాక మరో మాట మాట్లాడుతోందని ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు.

# ఆ 10 మంది ఎమ్మెల్యేలపై టీడీపీ సైలెంట్ యాక్షన్

**విజయవాడ** : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. అధికార తెలుగుదేశం పార్టీ లో అంతర్గత క్రమశిక్షణపై ఆ పార్టీ హైకమాండ్ అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తోంది. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఉత్సాహంలో కొందరు ఎమ్మెల్యేలు రూట్ మారుస్తూ, పార్టీ గీసిన లక్ష్మణ రేఖను దాటుతుండటంపై అధినేత నారా చంద్రబాబు నాయుడు సీరియస్ యాక్షన్‌కు దిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా వివాదాస్పద వ్యాఖ్యలు, సొంత క్యాడర్‌తో విభేదాలు, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్న కొందరు శాసనసభ్యులను హెచ్చరించడం మానేసి.. నేరుగా దూరం పెట్టే వ్యూహాన్ని టీడీపీ అమలు చేస్తోంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మొదటి నుండి తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పార్టీ హైకమాండ్ నిర్ణయాలను బహిరంగంగానే ధిక్కరిస్తూ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. పార్టీ అధిష్ఠానం పలుమార్లు అంతర్గతంగా హెచ్చరించినప్పటికీ ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. దీంతో టీడీపీ అగ్రనాయకత్వం ఆయనను పూర్తిగా పక్కనబెట్టేసింది. ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణను ఇప్పటికే ఇతర నేతలు చూస్తున్నారు. ఆయనను కేవలం పేరుకే ఎమ్మెల్యే అన్నట్లుగా మార్చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా ఇదే గతి పడుతుందనేందుకు కొలికపూడి ఎపిసోడ్ ఒక ఉదాహరణగా నిలిచింది.మరోవైపు సత్యవేడు ఎమ్మెల్యే కోనేరు ఆదిమూలం ప్రవర్తన కూడా పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. మహిళతో వివాదాస్పదంగా ప్రవర్తించి వార్తల్లోకి ఎక్కిన ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆ వివాదం సెటిల్ చేసుకున్నా ఆయనను పార్టీలో కలుపుకోలేదు. అందుకే ఆయన కుమారుడు ఇటీవల ప్రెస్మీట్ పెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.అయినా టీడీపీ హైకమాండ్ పట్టించుకోవడం లేదు. సత్యవేడులో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న పాత కార్యకర్తలు సైతం ఆయనను ఓన్ చేసుకోవడం లేదు. ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ నివేదికల ద్వారా, సోషల్ మీడియా ఫీడ్‌బ్యాక్ ద్వారా గ్రహించిన చంద్రబాబు.. సత్యవేడులో ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే పనులు జరిగేలా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని రంగంలోకి దించారు. తద్వారా క్యాడర్‌ను కాపాడుకుంటూనే, ఎమ్మెల్యేకు గట్టి షాక్ ఇచ్చారు. వలం ఈ ఇద్దరే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది మందికి పైగా ఎమ్మెల్యేల జాబితాను పార్టీ ఇంటెలిజెన్స్ వింగ్ సిద్ధం చేసింది. అధికారం అండతో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం, ఇసుక, భూ దందాల్లో తలదూర్చడం, కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీ నేతలతో సత్సంబంధాలు కొనసాగించకుండా వివాదాలు కొనితెచ్చుకోవడం వంటి నెగెటివ్ రిపోర్ట్స్ ఉన్న నేతలందరినీ ఈ లిస్టులో చేర్చారు. వీరిలో కొందరు ఉత్తరాంధ్ర, మరికొందరు రాయలసీమ ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లుగా చెబుతున్నారు. గతంలో 2014-19 మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేల మితిమీరిన ప్రవర్తన వల్లే పార్టీ 23 సీట్లకు పడిపోయిందనే చేదు నిజాన్ని చంద్రబాబు నాయుడు ఎప్పటికీ మర్చిపోలేదు. అందుకే, ఈసారి 135 కి పైగా సీట్ల భారీ మెజారిటీ ఉండటంతో.. ఒకరిద్దరు లేదా పది మంది ఎమ్మెల్యేలు దూరమైనా ప్రభుత్వానికి వచ్చే ముప్పేమీ లేదనే ధీమాతో హైకమాండ్ ఉంది. వ్యవస్థ ముఖ్యం, ప్రజల్లో పార్టీ ఇమేజ్ ముఖ్యం.. అంతేకానీ దారి తప్పిన ఎమ్మెల్యేల కోసం పార్టీ ప్రతిష్టను పణంగా పెట్టలేం అని లోకేష్, చంద్రబాబు ఇద్దరూ అంతర్గత సమావేశాల్లో తెగేసి చెప్పారు. మారమని హెచ్చరించడం కంటే, వారిని పక్కనబెట్టి ప్రత్యామ్నాయ నేతలను తయారు చేయడం ద్వారా సదరు ఎమ్మెల్యేల పొగరు దించే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.టీడీపీ హైకమాండ్ తీసుకుంటున్న ఈ నిశ్శబ్ద అడుగులు.. సదరు వివాదాస్పద ఎమ్మెల్యేలకు భవిష్యత్తుపై పెద్ద హెచ్చరికగా మారాయి. ప్రస్తుతం వీరిని దూరం పెట్టడం అంటే.. వచ్చే ఎన్నికల్లో వీరికి టికెట్లు దక్కే ప్రసక్తే లేదనే సంకేతాన్ని క్యాడర్‌కు బలంగా పంపడమే. సోషల్ మీడియాలో కూడా ఈ ఐసోలేషన్ స్ట్రాటజీపై సామాన్య కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు తప్పు చేస్తే వెనకేసుకొచ్చే పాత రోజులు పోయాయని, పద్ధతి మార్చుకోకపోతే ఎంతటి సీనియర్ అయినా మాజీ అవ్వక తప్పదని టీడీపీ పంపుతున్న ఈ స్ట్రాంగ్ మెసేజ్.. మిగిలిన ఎమ్మెల్యేలను కూడా దారిలోకి తెస్తుందని భావిస్తున్నారు.



# నవంబర్‌లో సీఐఐ సదస్సు

**విశాఖపట్టణం** : ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త పంథాను ఎంచుకుంది. వచ్చే నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్ఠాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సన్నాహక సమీక్షా సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. ఈ సదస్సును గతానికి భిన్నంగా, వినూత్నంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈసారి భాగస్వామ్య సదస్సు కేవలం విశాఖపట్నానికే పరిమితం కాకుండా.. రాష్ట్రంలోని ఐదు ప్రధాన నగరాలైన విశాఖ, రాజమండ్రి లేదా కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలలో ప్రాంతీయ భాగస్వామ్య సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఎంఓయూలు , పెట్టుబడుల సంతకాలే ధ్యేయం కాకుండా.. అంతర్జాతీయ స్థాయి జ్ఞానాన్ని పంచుకోవడం మీద ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఈ సదస్సుల ద్వారా యువతలో సరికొత్త ఆలోచనలను రేకెత్తించాలని, టెక్నాలజీ రంగంలో గ్లోబల్ ఛాంపియన్లుగా ఎదిగేలా గైడెన్స్ ఇవ్వాలని సూచించారు. విదేశీ ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో నిర్వహించే ఈ సదస్సులలో స్టార్టప్ కంపెనీలకు, సరికొత్త ఆవిష్కరణలకు అగ్రతాంబూలం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆలోచనలకు ఈ వేదికలు ఊతమివ్వాలని.. నేటి తరం యువత భాగస్వామ్యాన్ని ఇందులో భారీగా పెంచాలని సూచించారు.ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు దేశ, విదేశాల్లో భారీగా రోడ్ షోలు నిర్వహించనున్నారు. దేశీయంగా ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోయంబత్తూర్, అహ్మదాబాద్, హైదరాబాద్ వంటి నగరాల్లో రోడ్ షోలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాల పరిశ్రమలకు అనుకూలమైన అవకాశాలు ఉన్నాయో ముందే బేరీజు వేసుకుని.. ఆయా ప్రాంతీయ సదస్సులలోనే నిర్దిష్టమైన ఎంఓయూలు కుదుర్చుకునేలా ఏర్పాట్లు చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే, అమరావతిలో 'సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు.పారిశ్రామిక ప్రగతితో పాటు పబ్లిక్ పాలసీలు, భవిష్యత్ ఫ్యూచరిస్టిక్ రంగాలపై ఈ సదస్సులో కీలక చర్చలు జరగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. కేవలం పరిశ్రమలే కాకుండా వ్యవసాయం, ఉద్యానవన రంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ మరియు నేటి కార్పొరేట్ ప్రపంచానికి అవసరమైన 'స్ట్రెస్ ఫ్రీ వర్క్' వంటి వినూత్న అంశాలపై గ్లోబల్ నిపుణులు, ప్రముఖ యూనివర్సిటీల ప్రొఫెసర్లు చర్చించేలా ప్లాన్ చేయాలన్నారు.



## డబుల్ డిజిట్ గ్రోత్‌తో రాష్ట్రం దూసుకుపోతోంది

-మొదటిపేజీ తరువాయి

వహించాలనేదే తమ లక్ష్యమని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ టార్గెట్‌తోనే తాము నిరంతరం పని చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువతకు శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఒక గొప్ప వరం కాబోతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో అడుగులు వేస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా స్ఫూర్తితో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని లోకేశ్ వివరించారు. డిగ్రీల సంఖ్యను ఆధారగా కాకుండా సమాజంలో ఎలాంటి మార్పు తెస్తున్నామనే దాన్ని బట్టే విశ్వవిద్యాలయాల స్థాయిని అంచనా వేస్తారని లోకేశ్ తెలిపారు. శ్రీసిటీ యూనివర్సిటీ ద్వారా 2029 కల్లా 75,000ల ఉద్యోగాలను తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ఈ వర్సిటీలోని మూడు ప్రధాన ప్రత్యేకతలను ఆయన ప్రశంసించారు. నేర్చుకో, సంపాదించు, డిగ్రీ తీసుకో అనే వర్క్-స్టడీ విధానం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను తాము రాజకీయాల్లో కూడా వాడుతున్నామని, 2 టీబీ డేటాతో డిజిటల్ లైబ్రరీని నిర్వహిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక బిజినెస్ చేసే వ్యక్తి ఉండాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని లోకేశ్ వివరించారు. దీనికి ఏఐ సాంకేతికతను జోడించాలన్నారు. డబుల్ డిజిట్ గ్రోత్‌తో రాష్ట్రం దూసుకుపోతోందని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ రంగం, ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేసి ఏపీని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. చదువుతో పాటు ఉపాధిని, సరికొత్త సాంకేతికతను అందిస్తూ ఏపీ యువత భవిష్యత్‌ను మార్చడంలో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కీలక పాత్ర పోషించబోతోందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రారంభం, కేవలం ఓ వర్సిటీ ప్రారంభోత్సవమే కాదు. ఉన్నత విద్యలో ఓ కొత్త ఆలోచనా విధానానికి శ్రీకారం చుట్టడమని భావిస్తున్నాను. ఇదే భారతదేశానికి నిజంగా అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో డిగ్రీ మాత్రమే ఉంటే సరిపోదు.సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, సాంకేతికతను అందిపుచ్చుకునే తత్వం, నిత్య విద్యార్థిగా మారాలి. ఈ విజన్‌ను సాధించే లక్ష్యంతోనే శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటైంది. దేశ పారిశ్రామిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించాలనేదే మా టార్గెట్. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న ఏపీని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. మా ముఖ్యమంత్రి గురించి మీకందరికీ తెలిసిందే. ఆయన ఓ స్వప్నాన్ని కన్నారంటే దాన్ని సాధించి తీరుతారు. ఆయన ఫలితాల కోసం అత్యంత తపనపడే వ్యక్తి. అదే మార్గంలో మమ్మల్నీ ముందుకు నడిపిస్తున్నారు. గ్రోత్ క్లస్టర్స్‌తోనే మా లక్ష్యం సాధ్యమని మేము విశ్వసిస్తున్నాం. అలాంటి వాటిలో ఒకటి శ్రీసిటీ. ఇలాంటి గ్రోత్ క్లస్టర్స్ రాష్ట్రంలో 22 ఉన్నాయి."

## గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా కృషి చేస్తోందని చెప్పారు. ప్రతి గ్రామానికి ఉపాధి కార్యక్రమాల కోసం 2 కోట్ల రూపాయలు అందజేస్తామన్నారు. ఏపీకి వచ్చే సమయంలో ఈ మామయ్య ఉత్తి చేతులతో రాడన్న శివరాజ్‌సింగ్ అన్నట్లుగా తోతాపూరి రైతులకు ఊరట కల్పించారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కింద 2 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల తోతాపూరి మామిడి సేకరణకు సిద్ధమని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిర్ణయ పత్రాన్ని అందజేశారు.

**రోజువారీ కూలీ రూ.300 కంటే**

తోతాపురి మామిడి రైతులు సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నామని శివరాజ్‌సింగ్ తెలిపారు. రైతులు అధిక లాభం పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. అత్యంత వెనుకబడిన పంచాయతీల్లో ఎక్కువ నిధుల వినియోగానికి అవకాశం ఉందని శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. రాబోయే 9 నెలల కోసం గ్రామాల ఆర్థిక పరిపుష్టి కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. గతంలో ఈ పథకం అమలుకు మూడేళ్లు పట్టిందని, కానీ ఇవాళ ఒకే విడతలో చేయగలిగామని అన్నారు. రోజువారీ కూలీ రూ.300 కంటే తక్కువ ఉండకూడదని నిర్ణయించామని శివరాజ్‌సింగ్ చౌహాన్ వెల్లడించారు.

"అభివృద్ధికి చిరునామాగా నిలిచిన చంద్రబాబు విజనరీ నాయకుడు. దేశానికే ఒక మోడల్‌గా ఏపీని మార్చే శక్తి చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు ఉంది. గతంలో ఈ పథకం అమలుకు మూడేళ్లు పట్టింది. కానీ ఇవాళ ఒకే విడతలో చేయగలిగాం. రోజువారీ కూలీ రూ.300 కంటే తక్కువ ఉండకూడదని నిర్ణయించాం." గ్రామాలకే అధికారం కల్పించాం: గ్రామాల వికాసానికి ఎన్డీయే ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని శివరాజ్?సింగ్ తెలిపారు. గ్రామాల్లో ఏ పనులు చేపట్టాలన్నా ఆయా గ్రామాలకే పూర్తి అధికారం కల్పించామని వివరించారు. ఈ పథకం కింద ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా స్థానికంగానే నిర్ణయం తీసుకునే వీలుంటుందని, గ్రామానికి ఉపయోగపడే ఏ పనినైనా నిర్భయంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆస్పత్రులు నిర్మించాలన్నా, చెరువులు తవ్వాలన్నా గ్రామస్థాయిలోనే నిర్ణయాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. 125 రోజులకు పనిదినాలు పెంచాం: పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు శివరాజ్?సింగ్ చౌహాన్ తెలిపారు. ఇందులో భాగంగా పనిదినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. వీబీ జీరామ్‌జీ పథకం కింద ఏడున్నర లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామానికి ఉపాధి కార్యక్రమాల కోసం రెండు కోట్లు అందజేస్తామని చెప్పారు. చేసిన పనికి వేతనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతోనే నిబంధనల్లో మార్పులు చేశామని వివరించారు. కార్మికుడి కష్టానికి సరైన న్యాయం చేయాలనే సంకల్పంతో, వేతనాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## గ్రామీణ ఉపాధి రంగంలో సరికొత్త విప్లవానికి నాంది

-మొదటిపేజీ తరువాయి

శ్రామికులకు అదనంగా 25 రోజులు భరోసా కల్పించడం ముఖ్యమైందని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రామికుల కొరత రాకుండా వ్యవసాయ సీజన్‌లో 60 రోజులు విరామం రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలుకు మొత్తం రూ.12,845 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పవన్ వివరించారు. గత రెండేళ్లలో పల్లె పండుగ వంటి కార్యక్రమాల ద్వారా రూ.16,695 కోట్ల ఉపాధి నిధులు వినియోగించాం. 7 వేల కి.మీ. సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 పశువుల నీటితొట్టెలు నిర్మించాం. స్వచ్ఛ గ్రామం, ఆరోగ్య గ్రామం లక్ష్య సాధన దిశగా పారిశుద్ధ్య సేవలతో పరిశుభ్ర వాతావరణం అందించాం. పల్లె పండుగ విజయాలను స్ఫూర్తిగా కొనసాగిస్తూ రైతు పంట సకాలంలో మార్కెట్‌కు చేరుస్తున్నాం. లక్ష ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగుకు సంకల్పించాం. 2025లో ఐదు జాతీయ పంచాయతీ అవార్డులు సాధించి దేశంలో రెండో స్థానంలో నిలిచాం.' వీబీ జీరాం జీ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాం జీ కార్యక్రమం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లె వేదికగా నేడు ప్రారంభమయ్యింది. ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లెలో రూ.4.55 లక్షలతో ప్రతిపాదించిన మూడు పనులను కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ఉపాధి రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలికామని కేంద్రం వెల్లడించింది. ఉపాధి హామీ పథకం కింద ఇకపై రోజువారీ కనీస వేతనం రూ.300, జాతీయ సగటు రోజువారీ వేతనం రూ. 298 నుంచి రూ. 327కి పెంచారు. ఏడాదికి పని రోజుల సంఖ్య 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారు. రోజువారీ కూలీ రూ.300 కంటే తక్కువ ఉండకూడదని కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.



# ఒక నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు కార్యక్రమం ప్రారంభం.




**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.**

**అనకాపల్లి (మాడుగుల), పెన్ సత్తా, జూలై 02:** ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కారం రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన కార్యక్రమం ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని మాడుగుల లో శుక్రవారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు భూపరిపాలన కమిషనర్ (సిసిఎల్ఎ) మార్గదర్శకాలు ప్రకారం ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా లోని మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. నేడు (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు మాడుగుల మండలం కేంద్రం లోని పంచాయితీ రాజ్ అతిథి గృహంలో, మాడుగుల మండలంలో ఈ కార్యక్రమాన్ని మాడుగుల మండలం నియోజకవర్గ శాసనసభ్యులతో కలసి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి అర్జీలు మిగిలి ఉండకుండా, పూర్తిగా సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజల ఫిర్యాదుల పరిష్కార సేవలను వారి ఇంటి వద్దకే చేర్చడం, ప్రజల నుండి వచ్చే గ్రీవెన్స్ (ఫిర్యాదులను) కేవలం ఒక్క నెల వ్యవధిలోనే పరిష్కరించడం, ఒకే సమస్య పై ప్రజలు పదేపదే అర్జీలు పెట్టుకునే అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం, కోర్టు వివాదాలను తగ్గించడం అదేవిధంగా శాచ్యురేషన్ (సంతృప్తి) పద్ధతిలో రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా మార్చడం ముఖ్య ఉద్దేశమని, ప్రభుత్వ పరిపాలన పై పౌరుల్లో నమ్మకాన్ని, సంతృప్తిని పెంపొందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మాడుగుల నియోజకవర్గ పరిధి లోని ప్రజలు, వివిధ శాఖలకు చెందిన తమ సమస్యలు, ముఖ్యంగా రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను రేపు ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి, త్వరితగతిన పరిష్కరించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.

మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుండి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు హాజరుకావాలని ఆదేశించారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలోని మండల అధికారులు, నాలుగు మండలాలకు చెందిన విలేజ్ రెవెన్యూ అధికారులు తమ పరిధి లోని పూర్తి గ్రామీణ సమాచారం రికార్డులతో సదస్సుకు రావాలని స్పష్టం చేశారు.

ఇప్పటివరకు అందిన మొత్తం పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించబడిన దరఖాస్తుల వివరాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్యతో పాటు ఒకే వ్యక్తి నుండి ఒకే సమస్యపై పదేపదే వచ్చిన పునరావృత అర్జీల వివరాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

# అల్లూరి జిల్లాలో చేపల పెంపక కేంద్ర్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ టి.నిషాంతి





**ఎ ఎస్ ఆర్ జిల్లా, జులై : 02 పెన్ సత్తా,** అల్లూరి జిల్లా పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామ పరిధిలోగల చేపల పెంపక కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్నిషాంతి.టి పాడేరు గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధిని మెరుగుపరచడం ఆర్థిక పురోభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా... అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం, కొత్త పాడేరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అలంకార చేపల పెంపక కేంద్రాన్ని (బ్యాక్ యార్డ్ ఆర్నమెంటల్ ఫిష్ రియరింగ్ యూనిట్) గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ తో పాటు మత్స్యశాఖ అధికారి అధికారికంగా ప్రారంభించారు. ఈ నూతన యూనిట్ను స్థానిక గిరిజన లబ్ధిదారురాలైన కిముడు జానకి కి మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకం రాయితీ క్రింద కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైన ధర్తీ ఆబా జన్జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ మరియు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ల సంయుక్త ఆధ్వర్యంలో గిరిజనుల ఆర్థిక వికాసం కోసం ఈ యూనిట్ను భారీ సబ్సిడీతో మంజూరు చేశారు.మొత్తం యూనిట్ వ్యయం రూ.1.97 లక్షలు ప్రభుత్వ రాయితీ కాగ 90% (అంటే రూ.1,77,300/- ప్రభుత్వ సహాయం)లబ్ధిదారుని వాటాగా కేవలం 10% రూ.19,700/-లు గా మంజూరు చేయడం జరిగిందని వారి ఆర్థిక అభివృద్ధి కోసం ఈ పథకం ఎంతో తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన చేపల తొట్లను పరిశీలించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు డాక్టర్ పి. శ్రీనివాసరావు జిల్లా మత్స్యశాఖ అధికారి, ఇూా= జిల్లా, పాడేరు.జి. మురళీకృష్ణ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పాడేరు ఎస్. శ్రీనాథ్, మత్స్యశాఖ అసిస్టెంట్.వీరబాబు, స్థానిక ప్రతినిధి.బాబు, అక్వారిస్ట్ చేపల పెంపక నిపుణులు కాకినాడ వారు పాల్గొన్నారు. ఈ అక్వేరియం తక్కువ స్థలంలో, తక్కువ పెట్టుబడితో ఇంటి వద్దే ఉంటూ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఈ అలంకార చేపల పెంపకం కేంద్రం ద్వారా ఎంతో దోహదపడుతుందని లబ్ధిదారురాలికి చేపల పెంపకంలో సాంకేతిక మెళకువలు, మార్కెటింగ్ సదుపాయాలపై మత్స్యశాఖ అధికారులు మరియు కాకినాడకు చెందిన నిపుణులు నిరంతరం అవగాహన, సహకారం అందిస్తారని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

# రిజిస్ట్రేషన్ల కార్యాలయాలు ప్రైవేటీకరణ చేసి దస్తావేజు లేఖర్ల పొట్ట కొట్టొద్దు






## నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజులేఖరుల నిరసన.

**నక్కపల్లి, పెన్ సత్తా,జూలై 03 :** రిజిస్టర్ కార్యాలయాలను ప్రైవేటీకరణ చేసి దస్తావేజు లేఖర్ల కుటుంబాల పొట్ట కొట్ట వద్దని నక్కపల్లి మండలం దస్తావేజు లేఖర్ల సంఘ సభ్యులు కోరారు. ప్రభుత్వం సబ్ రిజిస్టర్ కార్యాలయాల ప్రైవేటీకరణ నిలుపుదల చేసి దస్తావేజులేఖరల వృత్తిని కాపాడాలని నక్కపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖరులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా వైస్ ఎంపీపీ వీసం నానాజీతో పాటు లేఖర్లు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సబ్ రిజిస్టర్ గోపికృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రైవేటుపరం చేయడం వల్ల దస్తావేజు లేఖరుల వేల కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చేపట్టిన పి పి పి నిర్ణయం వల్ల దస్తావేజు లేఖర్ల వృత్తికి భద్రత లేకుండా పోతుందని సంఘ గౌరవ అధ్యక్షులు కొంగర చిన కృష్ణమూర్తి, అధ్యక్షులు దాతారం మురళీకృష్ణ అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో దస్తావేజులు తయారీ విధానానికి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 396 ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఆ జీవో ప్రకారము లేఖర్ల వృత్తికి భద్రత లేకపోవడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దస్తావేజు లేఖర్ల జీవితాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన 396 జీవోను రద్దు చేసి ప్రైవేటీకరణ ఆపాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రిజిస్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలుపుతున్నట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు ఎన్.వి రమణ ,డి ఎం పి కుమార్, కొంగర రాంబాబు, వెలగా ఉపేంద్ర, జీ నూకరాజు, కూరపాటి సూర్యనారాయణ, వెలగా లోకేష్,నవీన్, లోవ రత్నం, చిరంజీవి, తుమ్మల గోవింద్, పొడగట్ల రమేష్, బొంతు రాజు, వరహాలు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి లో సహకార వారోత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 02:
మండల కేంద్రం నక్కపల్లి వ్యవసాయ సహాయ సహకార బ్యాంకు వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. నక్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంస్థ చైర్ పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సహకార వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా నక్కపల్లి సోసైటీ ప్రాంగణం లో మొక్కలు నాటారు. రోజుకొక కార్యక్రమం తో 8 రోజులు పాటు వివిధ రకాలుగా వారోత్సవాలు జరుగుతాయి అన్నారు. 1. సహకార రచ్చబండ, 2.మెడికల్ క్యాంపు, 3.ప్లాస్టిక్ వలన పర్యావరణ నష్టం, 4.విద్యార్థులకు వ్యాచరచన పోటీలు, 5.మత్స్య రచ్చబండ, 6.పాటి రచ్చబండ, 7.సెల్ఫ్ మెమోరియల్ 8.సేంద్రియ ఎరువులు వాడకం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నక్కపల్లి పిఎసిఎస్ డైరెక్టర్లు కోసూరి శ్రీను, మనబాల కొండబాబు, సంఘ సీఈఓ శ్రీనివాస్, సిబ్బంది గోవింద్, ఖాన్, నాగేష్, వరలక్ష్మి, తోలేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చందనాడ దళితులకు దారేది?

## సీపీఎం అప్పలరాజు



**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 02:**
నక్కపల్లి మండలం, చందనాడ దళిత కాలనీకి దారేది అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. చందనాడ దళిత కాలనీ చుట్టూ గురువారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం సిమెంట్ స్తంభాలతో ఫెన్సింగ్ వేస్తుంటే దళితులు అడ్డుకున్నారు. మా కాలనీ చుట్టూ ఫెన్సింగ్ వేస్తే మేము బయటకు ఎలా వెళ్ళాలని అధికారులను నిలదీశారు.

విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు చందనాడ దళిత కాలనీ సందర్శించి దళితులతో సమావేశం అయ్యి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత కాలనీ చుట్టూ ఫెన్సింగ్ వేయడం అత్యంత దారుణం అన్నారు.దళిత కాలనీలలో ఇళ్లు తొలగిస్తే ప్రతీ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ఆడ,మగ కు 25 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, ప్రతీ ఒక్కరికీ ఐదు సెంట్లు స్థలం ఇవ్వాలని,తొలగిస్తున్న ఇళ్ళకు పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు,ప్రతీ ఒక్కరికీ ఆర్ కార్డులు ఇవ్వాలని అందరికీ ఉపాధి కల్పించాలని ప్రస్తుతం జరుగుతున్న పనులలో కూడా స్థానికులకు పనులు కల్పించాలని కోరారు. దళితుల గుల్ల బట్టీలభూములు,డీ.ఫారం, అసైన్మెంట్, స్మశానం భూములకు నష్టపరిహారం చెల్లించాలని అప్పుడు వరకు ఎటువంటి పనులు చేపట్టి వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.నాయుడు, వై.సన్యాసి, వై.మన్నియ్య,పి.రమణ,దేముడు, శ్రీను,యేసు తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబికను దర్శించుకున్న ప్రణవ్ గోపాల్ కుటుంబం





**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 02:**
ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెం వెలసిన నూకాంబిక అమ్మవారిని దేవస్థానంలో గురువారం విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కుటుంబం సమేతంగా అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వాదం చేశారు. ఆయనకు దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాస రావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ కలను సాకారం చేసేందుకు మహిళల భాగస్వామ్యం కీలకం.

- వి.బి.జి రామ్ జి పథకం పల్లెసీమల ప్రగతికి గొప్పవరం.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్.








**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 02:** వికసిత భారత్ – 2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం పంచాయితీలో గురువారం వికసిత భారత్––గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ–జి రంగా) అమలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ భూమి పూజలు చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికసిత భారత్ –2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకం మని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు పై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. గ్రామీణ మహిళలు, యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం పల్లెసీమలు ప్రగతికి గొప్పవరం అని, ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) లేదా వీబీ–జి రంగా అనేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఎ) స్థానంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త గ్రామీణ ఉపాధి, సంక్షేమ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత గల గ్రామీణ కుటుంబానికి సంవత్సరంలో 125 రోజులు వేతన ఉపాధికి చట్ట బద్ధ మైన హామీని ఇస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శారీరక శ్రమ చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి కుటుంబానికి 125 రోజులు పాటు ఉపాధి కల్పిస్తారని, వ్యవసాయ పనులు సమయంలో ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ముందుస్తు ప్రకటన ద్వారా 60 రోజులు పాటు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటు ఉంటుందని అన్నారు. మిగిలిన 305 రోజుల్లో 125 రోజులు ఉపాధి హామీ అందుబాటులో ఉంటుందని అన్నారు. గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, సోలార్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఈ కార్యక్రమంలో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లె గ్రామం నుంచి కేంద్ర పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్యక్ష ప్రసారాన్ని రైతు సేవా కేంద్రం దగ్గర లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికలు, కర పత్రాలు జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి నిర్మలా దేవి, అదనపు పిడి మణికుమార్, అనకాపల్లి ఎంపిడిఓ, ప్రత్యేక అధికారి శ్రీ రామమూర్తి, మహిళా రైతులు, కౌలు రైతులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ పుస్తకావిష్కరణ

**మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం : జడ్జి శివరామ్ ప్రసాద్**




**సూర్యాపేట, జూలై 02 పెన్ సత్తా,** మహిళలు మరియు చిన్నారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం నేటి సమాజ అవసరమని సూర్యాపేట 1వ అదనపు జిల్లా జడ్జి శివరామ్ ప్రసాద్ పేర్కొన్నారు.

ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ (టి.ఎన్.సి.ఆర్.సి) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టి.ఎన్.సి.ఆర్.సి నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్, నేషనల్ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ జడ్జి ని మర్యాదపూర్వకంగా కలిసి "ఉమెన్ ౘ చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్" పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా జడ్జి శివరామ్ ప్రసాద్ గారు మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను అరికట్టేందుకు చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు మరియు మహిళా సంఘాలు ఈ అంశాలపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందని అన్నారు.టి.ఎన్.సి.ఆర్.సి నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులతో పాటు మహిళలు, చిన్నారుల రక్షణ అంశాలపై కూడా సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. సమాజంలో చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా బాధితులకు న్యాయం చేరువ చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.నేషనల్ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు టి.ఎన్.సి.ఆర్.సి తరపున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.సి.ఆర్.సి సూర్యాపేట జిల్లా చైర్మన్ పొదిల రోజశ్రీ, వైస్ చైర్మన్ డా. లక్ష్మీ ప్రసన్న , జిల్లా సెక్రటరీ రాజేశ్వరి, సభ్యులు పల్లేటి సైదులు ,గద్దల సైదులు , మచ్చ సతీష్, ఆరే విఘ్నేష్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం జడ్జి ని టి.ఎన్.సి.ఆర్.సి ప్రతినిధులు ఘనంగా సన్మానించి, సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. మహిళలు, చిన్నారుల భద్రత, హక్కుల పరిరక్షణ మరియు చట్టాలపై అవగాహన కల్పించడంలో టి.ఎన్.సి.ఆర్.సి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

# నెల్లూరులో 'కృషి భవన్' ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా



**నెల్లూరు, జులై: 02 పెన్ సత్తా,)**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఈ రంగాల వాటా సుమారు 34 శాతం ఉండగా, జిల్లా జనాభాలో దాదాపు 60 శాతం మంది జీవనోపాధి కోసం ఈ రంగాలపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను క్షేత్రస్థాయిలో చేరవేసేందుకు ప్రతి గ్రామం నుంచి ఒక రైతును ఛాంపియన్ ఫార్మర్'గా ఎంపిక చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులకు మెరుగైన అవగాహన, శిక్షణ అందుతోందని చెప్పారు.వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపీ, పశు సంవర్ధక, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో ఒక బృందంలా పనిచేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణిని సత్కరించారు.రైతులకు క్రమబద్ధమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు, వారితో ప్రత్యక్షంగా సమావేశాలు ఏర్పాటు చేసేందుకు 'కృషి భవన్' ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన పంచాయతీరాజ్ శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.రాబోయే రోజుల్లో ప్రాథమిక రంగంలో వాల్యూ అడిషన్పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పథకాల అమలును మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ హిమాన్ను శు క్ల దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు రూ.10 లక్షల సాయం

**ప్రభుత్వ పరిహార చెక్కు అందజేసిన ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**




**నెల్లూరు, జులై: 02 పెన్ సత్తా,** రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల చెక్కును కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం నెల్లూరులోని తన కార్యాలయంలో అందజేశారు. గత ఏడాది సెప్టెంబర్ 17న ఇందుకూరుపేట మండలం అరుంధతి వాడకు చెందిన చల్లగుండ్ల శీనయ్య, ఆయన భార్య లక్ష్మి ఆత్మకూరు వెళ్లి తిరిగి వస్తుండగా సంగం సమీపంలో వారి కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శీనయ్య, లక్ష్మి మృతి చెందారు. ఈ విషాద ఘటనతో వారి కుమార్తె చందు ప్రియ, కుమారుడు విశ్వాంత్ అనాథలుగా మిగిలారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చిన్నారులకు ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతు బాధ్యతగా, ఇద్దరు పిల్లల పేరిట రూ.1 లక్ష చొప్పున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, సంబంధిత పత్రాలు అందజేశారు. ఇద్దరు పిల్లలకు 18 ఏళ్ల వరకు అంగన్వాడీ తరఫున నెలకు రూ.4 వేలు అందేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు మృతులిద్దరికీ ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ప్రభుత్వ పరిహారం మంజూరైంది. జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా ద్వారా అందిన చెక్కును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, చిన్నారుల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

# బి ఎల్ ఎ లతో "సర్" పై ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు, జులై: 02 పెన్ సత్తా,** నెల్లూరు 51,52 డివిజన్లకు సంబందించిన.. బి ఎల్ ఎ లతో..వైస్సార్సీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గ సర్ వార్ రూమ్ కన్వీనర్ కొణిదల సుధీర్ తో కలిసి 52 వ డివిజన్ ఇంచార్జి మాబాషా కార్యాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సర్ ప్రక్రియలో.. క్షేత్రస్థాయిలో బి ఎల్ ఎ లు ఎదుర్కొంటున్న సమస్యలపై చంద్రశేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బి ఎల్ ఎ లకోసం ప్రత్యేకంగా రూపొందిన ఘనణ ఫారం గురించి..చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.గణన ఫారం ద్వారా.. ప్రతి ఓటర్ ను గుర్తించి సర్ లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఓట్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ..బి ఎల్ ఎ లు.. అప్రమత్తంగా వ్యవహరిస్తూ .. ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరుకు.. ఎన్యూమరేషన్ ఫారం.. అందజేయడంలో చురుగ్గా ఉంటూ..అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బి ఎల్ ఎ లకు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న బి ఎల్ ఎ లను గుర్తిస్తే.. వార్ రూమ్ కన్వీనర్ కొణిదల సుధీర్ ద్వారా ఈ ఆర్ ఓ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ అందుబాటులోకి తీసుకువచ్చిన మై బూత్ మై ఓటర్ యాప్ ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోని వినియోగించుకోవాలని బి ఎల్ ఎ లకు సూచించారు అనంతరం బి ఎల్ ఎ లకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న.. సమస్యలు, సందేహాలను.. కొణిదల సుధీర్ నివృత్తి చేసి..వారికి తగిన సూచనలు చేశారు.

# 35వ వార్డులో పర్యటించిన జెడ్ సి, ఎ.ఎం.హెచ్.ఓ



**విశాఖ దక్షిణం,జూన్:02 పెన్ సత్తా,** 35వ వార్డులో జోనల్ కమిషనర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (ఎ.ఎం.ఓ.హెచ్) క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలను పరిశీలించేందుకు వార్డు పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా 21086209 సచివాలయం పరిధిలో పలు ప్రాంతాల్లో దోమల లార్వా గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా మలేరియా విభాగం సిబ్బంది, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, యాంటీ లార్వల్ ఆపరేషన్లు, సోర్స్ రిడక్షన్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం లేదని అధికారులు గుర్తించారు.దోమల నివారణ చర్యల్లో నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్న అధికారులు, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన సంబంధిత మలేరియా సిబ్బంది, సూపర్వైజర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, సస్పెన్షన్‌కు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి రోజు ఫీల్డ్ స్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ఎక్కడైనా దోమల లార్వా కనిపిస్తే వెంటనే నిర్మూలన చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ప్రతి ఇంటిని, ప్రతి వీధిని పరిశీలిస్తూ నిల్వ నీటి ప్రాంతాలను పూర్తిగా తొలగించాలని, టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి డబ్బాలు వంటి పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఇంటి ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వ్యాప్తి నివారణ కార్యక్రమాల్లో ప్రజారోగ్య శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మానవ అవయవాల అక్రమ వ్యాపారం.. ప్లాసెంటా స్మగ్లింగ్ కేసు సంచలనం!



అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాలు కేవలం డ్రగ్స్, బంగారం మాత్రమే కాదు.. ఏకంగా మానవ అవయవాలను కూడా అక్రమంగా రవాణా చేస్తున్నాయనే షాకింగ్ నిజం ఇప్పుడు బయటపడింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో విస్తుపోయే రేంజ్‌లో సాగుతున్న ఒక అంతర్జాతీయ ప్లాసెంటా రాకెట్ గుట్టును అక్కడి అధికారులు రట్టు చేశారు. వైద్య చరిత్రలోనే ఇలాంటి ఒక అవయవాల అక్రమ రవాణా దందా బయటపడటం ఇదే మొదటిసారి కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఈ వార్త పెద్ద సంచలనం సృష్టిస్తోంది.

గొర్రె మాంసం పేరుతో మోసం చేసిన విషయం, పాకిస్తాన్‌కు చెందిన ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. ఈ అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠా ఏకంగా 500 కేజీల బరువున్న మానవ ప్లాసెంటాను అంటే రక్తపిండం లేదా మాయ అంటారు ఒక చోట సేకరించింది. అయితే విదేశాలకు తరలించేటప్పుడు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు.. అది గొర్రెల ప్లాసెంటా అని నమ్మిస్తూ పేపర్లు సృష్టించి బోర్డర్ దాటించడానికి ప్లాన్ చేశారు. అయితే అధికారులు ముందుగానే ప్లాన్ చేసి, ఈ ముఠాను అక్కడికక్కడే పట్టేశారు.

**ఆసుపత్రుల నుండి తక్కువ ధరకు కొనుగోలు:**
ఈ ముఠాకు స్థానిక ఆసుపత్రుల్లోని కొందరు సిబ్బందితో లింకులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. గర్భిణీ స్త్రీలు డెలివరీ అయిన తర్వాత పారేసే ప్లాసెంటాను ఈ కేటుగాళ్లు ఆసుపత్రుల నుండి చాలా తక్కువ ధరకు గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేసేవారు. ఇక అలా సిటీలోని రకరకాల హాస్పిటల్స్ నుండి వందల కేజీల ప్లాసెంటాను సేకరించి, కోల్డ్ స్టోరేజ్‌లలో దాచి ఉంచి విదేశాలకు స్మగ్లింగ్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

**మెడిసిన్స్, బ్యూటీ ప్రొడక్ట్స్ కోసం వాడకం:**
అసలు ఈ మానవ ప్లాసెంటాను విదేశాలకు ఎందుకు పంపుతున్నారనే దానికి షాకింగ్ కారణాలు తెలిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో దీనికి భారీ డిమాండ్ ఉందట. ఇక ముఖ్యంగా కొన్ని రకాల ఖరీదైన ఔషధాల తయారీలోనూ, అలాగే యాంటీ ఏజింగ్ సౌందర్య సాధనాలు, కాస్మోటిక్స్ తయారీలో ఈ మానవ ప్లాసెంటాను విరివిగా వాడుతున్నట్లు విచారణలో తేలింది.

**చైనాలో వండుకుని తింటున్నారు:**
ఈ దర్యాప్తులో అన్నింటికంటే దారుణమైన విషయం మరొకటి బయటపడింది. ఈ ప్లాసెంటాను ఎక్కువగా చైనా వంటి దేశాలకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. చైనాలోని కొందరు సంపన్న వర్గాల వారు ఈ మానవ ప్లాసెంటా తింటే ఆరోగ్యం, యవ్వనం లభిస్తాయని నమ్ముతూ.. దీనిని ప్రత్యేకంగా వండుకుని తింటున్నారనే చేదు నిజం తెలిసి అధికారులు సైతం ముక్కున వేలేసుకున్నారు.

డబ్బు కోసం మనుషులు ఎంతకైనా దిగజారుతారనే దానికి ఈ ప్లాసెంటా స్మగ్లింగ్ కేసే పెద్ద ఉదాహరణ. హాస్పిటల్స్ లో వేస్ట్ గా పారేసే భాగాలను కూడా ఇలా కోట్లలో బిజినెస్ చేయడానికి వాడుకోవడం నిజంగా ఘోరం. ఇక ఈ కేసు తర్వాతైనా అన్ని దేశాల ప్రభుత్వాలు ఆసుపత్రుల వేస్ట్ మేనేజ్మెంట్ పై నిఘా పెంచాలని, ఇలాంటి ముఠాలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## జగన్ మావిగన్... విశాఖ సంగతేంటి ?

విశాఖ మన రాజధాని అని వైసీపీ అధినేత జగన్ గతంలో చెప్పారు. తాను 2024లో మరోసారి గెలిస్తే విశాఖ నుంచే ప్రమాణం చేస్తాను అని కూడా చెప్పారు. విశాఖలో అన్నీ ఉన్నాయి అది సహజసిద్ధమైన రాజధాని అని వైసీపీ నేతలు పలు మార్లు చెప్పుకొచ్చారు. అయితే 2024 ఎన్నికల్లో చేదు ఫలితాలు దక్కిన తరువాత కానీ వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని అంటున్నారు. అందుకే కొన్నాళ్ళ పాటు సైలెంట్ గా ఉండి ఇపుడు దాదాపుగా టీడీపీ రూట్లోనే వెళ్తున్నారు అని అంటున్నారు. టీడీపీ కూడా అమరావతి రాజధాని అన్నది. విజయవాడ గుంటూరులకు దూరంగా కొత్త నగరం నిర్మించే పనిలో టీడీపీ ఉంది. అయితే వైసీపీ మాత్రం రెడీ మేడ్ గా మావిగన్ అని అంటోంది. అంటే విశాఖకు బదులుగా మావిగన్ తెచ్చినా రెడీ మేడ్ సిటీ విషయంలో మాత్రం వైసీపీ పక్కకు జరగలేదు అన్నది స్పష్టం అవుతోంది.

**ఓ ఆశ పెట్టింది ఎవరు :**
ఇక విశాఖ రాజధాని అన్నారు. బీచ్ రోడ్డులో రుషికొండ మీద టూరిజం రిసార్ట్స్ ని తొలగించి అక్కడ సీఎం క్యాంప్ ఆఫీసు అని నివాసం అని దాని పేరుతో భారీ భవనాలు కట్టారు. నాలుగు వందల కోట్ల రూపాయలు దాని కోసం ఖర్చు చేశారు. విశాఖలో సముద్రం ఉంది, రైల్ రోడ్డు ఎయిర్ కనెక్టివిటీ ఉందని కూడా చెప్పారు. ఉత్తరాంధ్రా వెనకబాటుతనం అంతా పోయేలా విశాఖ క్యాపిటల్ ద్వారా అభివృద్ధి సాగుతుందని కూడా ప్రకటించారు. కానీ ఇపుడు విశాఖను వెనక్కి తీసుకున్నారు. ఆశ పెట్టి తగ్గిపోయారు అని అంటున్నారు. మరి దీని మీద ఉత్తరాంధ్రా వైసీపీ నేతల రియాక్షన్ ఎలా ఉంటుంది అన్నది కూడా చర్చకు వస్తోంది.

**మా ప్రాంతం బాగుపడొద్దా :**
ఇక విశాఖ రాజధాని అన్నపుడు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు వంటి వారు గట్టిగా సమర్ధించారు. మా ప్రాంతం బాగు పడవద్దా అని కూడా ప్రశ్నించారు. మాకు రాజధాని వస్తూంటే టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారు అని కూడా విమర్శించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అలాగే బొత్స సత్యనారాయణ వంటి వారు కూడా విశాఖ రాజధానికి జై కొట్టారు.

## వాట్సాప్ తర్వాత టెలిగ్రామ్, సిగ్నల్ యాప్‌లకు కూడా ప్రభుత్వం షాక్ ఇస్తుందా..?



మొబైల్ నెంబర్ హైడ్ చేసి.. కేవలం యూజర్ నేమ్ ద్వారానే యూజ్ చేసే విధంగా వాట్సాప్ కొత్త ఫీచర్ తీసుకొస్తున్న విషయం తెలిసిందే. అయితే యూజర్ నేమ్ ద్వారా ప్రైవసీ, సెక్యూరిటీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని కేంద్రం మెటాకు నోటీసులు పంపింది. కొన్నాళ్లు ఈ నిర్ణయాన్ని హోల్డ్ లో పెట్టింది. అయితే ఇప్పుడు వాట్సాప్ మాత్రమే కాకుండా మరిన్ని కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం షాకి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వాట్సాప్ యూజర్‌నేమ్ ఫీచర్‌పై దాని పేరెంట్ కంపెనీ మెటా కి నోటీసు ఇచ్చిన తర్వాత, ఇప్పుడు టెలిగ్రామ్, సిగ్నల్ వంటి ఇతర మెసేజింగ్ యాప్‌లపై కూడా కేంద్ర ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. ఈ యాప్‌లలోని యూజర్‌నేమ్ ఫీచర్‌పై త్వరలో నోటీసులు జారీ చేసి వివరణ కోరనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. యూజర్‌నేమ్ ఫీచర్ వల్ల ఇంపర్సనేషన్ (వ్యక్తులను అనుకరించడం), ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, డిజిటల్ అరెస్ట్ స్కాములు పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాట్సాప్ యూజర్‌నేమ్ ఫీచర్‌ను ప్రారంభించకుండా నిలిపివేయాలని, మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని మెటాకు ఇప్పటికే నోటీసు ఇచ్చింది . ఇదే విధంగా టెలిగ్రామ్, సిగ్నల్ నుంచి కూడా భద్రతా ప్రమాణాలు, యూజర్ గుర్తింపు విధానాలు, మిస్ యూజ్ అయ్యే అవకాశాలపై వివరణ కోరనుంది.

**ఎందుకు ఈ నిర్ణయం?**
యూజర్‌నేమ్ ఫీచర్ ద్వారా ఫోన్ నంబర్ షేర్ చేయకుండానే సందేశాలు పంపవచ్చు. ఇది ప్రైవసీని పెంచుతుందని యాప్‌లు చెబుతున్నా, దీన్ని దుర్వినియోగం చేసి మోసాలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రముఖ వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వ ఖాతాలను ఫాలో అవుతూ మోసాలు జరగవచ్చని ప్రభుత్వం నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

అయితే ఈ ఫీచర్ ఇంకా లైవ్ కాలేదని, ఈ ఏడాది చివర్లో నెమ్మదిగా అందుబాటులోకి వస్తుందని వాట్సాప్ క్లారిటీ ఇచ్చింది. ఇంపర్సనేషన్‌ను అడ్డుకోవడానికి అనేక సేఫ్‌గార్డ్స్ ఉంచామని వాట్సాప్ ప్రతినిధి ఒకరు చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వం సంతృప్తి చెందే వరకు ఫీచర్‌ను రోల్ అవుట్ చేయవద్దని భావిస్తున్నట్లు స్పష్టం చేసింది. భారతదేశం వాట్సాప్‌కు అతిపెద్ద మార్కెట్ కావడం, 50 కోట్లకు పైగా యూజర్లు ఉండటం ఇక్కడ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఫీచర్ సైబర్ నేరాలను పెంచే అవకాశం ఉంటే IT Act కింద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## పెట్రోల్ రేట్లు తగ్గుతాయా లేదా : కేంద్ర మంత్రి సమాధానం ఇదే



అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధంకారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన విషయం తెలిసిందే.. అయితే యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది.. దీంతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మజ్ జలసంధి తెరుచుకోవడంతో ముడి చమురు ధరలు తగ్గి యుద్ధానికి ముందున్న పాత ధరలకు చేరాయి. ఈ క్రమంలో మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్ర పెట్రోలియం శాఖ కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్ , డీజిల్ ధరల తగ్గింపుపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న పెట్రోల్ ధరలు అమెరికా, ఇరాన్ యుద్ధానికి ముందు అంటే రెండు నెలల క్రితం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయించాం..

ఇప్పుడు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో ముడి చమురు ధరలు కూడా తగ్గాయి. గతంలో నిర్ణయించిన రేట్లతో ముడి చమురు కొనుగోలు చేశాం.. పరిస్థితి ఇలాగే కొనసాగితే పెట్రోల్ ధరల తగ్గింపు సమీక్షిస్తామని అన్నారు. పశ్చిమాసియాలో ఘర్షణల సమయంలో కొనుగోలు చేసిన ముడి చమురును ఆయిల్ కంపెనీలు ఇప్పటికీ శుద్ధి చేసి విక్రయిస్తున్నాయి. అందువల్ల ముడి చమురు ధరల తగ్గుదల ఇంకా రిటైల్ ఇంధన ధరల తగ్గుదలకు రాలేదని పెట్రోలియం మంత్రి చెప్పారు. జూన్ 30 వరకు పెట్రోల్, డీజిల్,ఎల్ పీజీ ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ ధరకు విక్రయించడంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రూ. 74వేల కోట్ల నష్టాన్ని చవిచూశాయని మంత్రి అన్నారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత రిటైల్ ఇంధన ధరలు లీటరకు రూ. 7.50 లు పెరిగాయి. ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని తగ్గించింది.. ఆ తర్వాత రిటైల్ ధరలు పెంచేందుకు అనుమతించామన్నారు.

## చిన్నారులపై అమానుషం... డేకేర్ ఘటనతో తల్లిదండ్రుల్లో ఆందోళన!

కన్నబిడ్డలను నమ్మి డేకేర్ సెంటర్లలో వదిలి వెళ్తున్న తల్లిదండ్రుల గుండెలు గుభేల్‌మనే షాకింగ్ ఘటన బెంగళూరులో వెలుగుచూసింది. ఏం జరుగుతుందో అర్థం కాని చిన్నారులపై డేకేర్ స్టాఫ్ చేసిన క్రూరత్వం వీడియోల రూపంలో బయటపడటంతో దేశమంతా షాక్‌కు గురైంది. పసివాళ్లని కూడా చూడకుండా సిబ్బంది ప్రవర్తించిన తీరుపై ప్రతి ఒక్కరూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోరమైన ఉదంతం ఇప్పుడు ఉద్యోగాలు చేసే తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

**వాషింగ్ మెషీన్‌లో పెట్టి హింసలు:**
బెంగళూరులోని ఉన్న ఒక డే కేర్ సెంటర్ లో ఈ అమానుషం జరిగింది. అక్కడ పనిచేసే కేర్ ఆయాలు 2 నుంచి 3 ఏళ్ల వయసున్న పసిపిల్లలను బలవంతంగా ఫ్రంట్ లోడింగ్ వాషింగ్ మెషిన్ లోపల, పైభాగాన ఉంచారు. అంతటితో ఆగకుండా టాయిలెట్ జెట్ స్ప్రేతో పసిపిల్లల మొహాలపై, నోటిలో నీళ్లు కొడుతూ పైశాచిక ఆనందం పొందారు.

**బాత్‌రూమ్‌లో వేసి తాళం:**
సిబ్బంది చేసిన ఈ దారుణమైన పనికి భయపడిపోయిన చిన్నారులు భోరున ఏడవడం ప్రారంభించారు. కనీసం జాలి కూడా లేకుండా ఆ ఏడుస్తున్న పిల్లలందరినీ తీసుకెళ్లి బాత్‌రూమ్‌లో పడేసి బయటనుంచి తాళం వేశారు. ఇక ఈ దారుణానికి సంబంధించిన సీసీటీవీ విజువల్స్ బయటకు రావడంతోనే ఈ నరకం గురించి లోకానికి తెలిసింది. పిల్లలను డేకేర్‌లో వేసి ఆఫీసులకు వెళ్లే పేరెంట్స్ ఈ వీడియోలు చూసి కన్నీరుమున్నీరవుతున్నారు.

**ఐదుగురు మహిళలపై ఎఫ్ఐఆర్:**
ఈ షాకింగ్ ఘటనపై సమాచారం అందుకున్న బెంగళూరు పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కేసు నమోదు చేశారు. ఇక ఈ అకృత్యానికి ఒడిగట్టిన ఐదుగురు మహిళా సిబ్బందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. బాధితులైన తల్లిదండ్రుల స్టేట్‌మెంట్స్ రికార్డ్ చేస్తున్నామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

**రంగంలోకి బాలల హక్కుల కమిషన్:**
ఈ దారుణమైన ఘటన కర్ణాటక స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ దృష్టికి కూడా వెళ్ళింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కమిషన్, వెంటనే పూర్తి వివరాలతో కూడిన రిపోర్టును
సమర్పించాలని అధికారులను ఆదేశించింది. చిన్నారులపై ఇలాంటి క్రూరత్వం చూపే సెంటర్స్ కఠిన చర్యలు తీసుకుని, లైసెన్సులు రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన డేకేర్ సెంటర్లలోనే ఇలాంటి మృగాలు ఉండటం సమాజానికే సిగ్గుచేటు. కేవలం డబ్బుల కోసం కాకుండా, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉందో డేకేర్ యాజమాన్యం, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి. ఇక ఈ కేసులో నిందితులకు కోర్టులు కఠినమైన శిక్ష విధిస్తేనే.. భవిష్యత్తులో ఇలాంటి పనులు చేయడానికి ఎవరికైనా వణుకు పుడుతుంది.


## గ్లోబల్ వార్మింగ్‌కు కొత్త సమాధానం... చైనా స్మార్ట్ కూలింగ్ టెక్నాలజీ!

ప్రపంచవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి, హీట్ వేవ్స్ జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి టైంలో గ్లోబల్ వార్మింగ్‌కు, భానుడి భగభగలకు చెక్ పెట్టేలా చైనా సరికొత్త టెక్నాలజీని వాడుకలోకి తెచ్చింది. ఇది కృత్రిమ వర్షం కాదు కానీ, ఎండ వేడిని ఇట్టే తగ్గించేసే ఒక అద్భుతమైన ఐడియా. చైనాలోని ఒక ప్రాంతంలో బిల్డింగ్‌లపై అమర్చిన ఈ స్మార్ట్ కూలింగ్ సిస్టమ్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

**బిల్డింగ్‌లపై సరికొత్త మిస్ట్ కూలింగ్ సిస్టమ్:**
చైనాలోని 'షాంక్సీ' రీజియన్‌లోని ఒక రెసిడెన్షియల్ కమ్యూనిటీలో ఈ లేటెస్ట్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా ఇన్‌స్టాల్ చేశారు. దీన్ని 'మిస్ట్ కూలింగ్ సిస్టమ్' అని పిలుస్తున్నారు. ఇక ఈ టెక్నాలజీ ద్వారా బిల్డింగ్‌ల పైకప్పుల నుండి గాల్లోకి అత్యంత సూక్ష్మమైన నీటి బిందువులను స్ప్రే చేస్తారు. ఇవి గాల్లోకి రాగానే ఎండ వేడికి ఆవిరిగా మారిపోతాయి.

**ఐదు నిమిషాల్లో 8 డిగ్రీల ఉష్ణోగ్రత డౌన్:**
ఈ సిస్టమ్ పని చేయడం మొదలుపెట్టిన కేవలం కొద్ది నిమిషాల్లోనే అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. బిల్డింగ్ చుట్టుపక్కల ఉన్న వేడి వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతుంది. పరిసరాల ఉష్ణోగ్రత ఏకంగా 5 నుండి 8 డిగ్రీల వరకు పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక అంటే ఎండలో నిలబడిన వారికి కూడా క్షణాల్లో ఏసీ ఆన్ చేసినట్లుగా చల్లటి అనుభూతి కలుగుతుందన్నమాట.

**పబ్లిక్ ప్లేసెస్ టార్గెట్‌గా డిజైన్:**
వేసవి కాలంలో మరియు ఎండలు ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రజలు ఎక్కువగా తిరిగే పబ్లిక్ ప్లేసెస్, పార్కులు, కాలనీలను చల్లబరచడానికి ఈ టెక్నాలజీని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఇక దీనివల్ల ఇళ్లల్లో, ఆఫీసుల్లో విపరీతంగా వాడే ఎయిర్ కండిషనర్ల వినియోగం కూడా చాలా వరకు తగ్గుతుంది. ఫలితంగా కరెంట్ ఆదాతో పాటు



పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది.

**ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆసక్తి:**
ప్రస్తుతం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరాల్లో గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకరంగా పెరిగిపోతున్నాయి. ఇక ఈ క్రమంలో చైనా తీసుకొచ్చిన ఈ ఇన్నోవేటివ్ మోడల్ టెక్నాలజీ ఎండలను తట్టుకోవడానికి ఒక మంచి ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. ఇక దీంతో భారత్ సహా పలు దేశాలు కూడా తమ నగరాల్లో ఇలాంటి సిస్టమ్స్ ఏర్పాటు చేయడంపై ఆసక్తి చూపిస్తున్నాయి. ఎండల తీవ్రతను తట్టుకోవడానికి కేవలం ఇళ్లల్లో ఏసీలు వేసుకుని కూర్చుంటే సరిపోదు, పర్యావరణాన్ని కూడా కాపాడుకోవాలని చైనా ఈ సరికొత్త టెక్నాలజీతో నిరూపించింది. ఇక ఖర్చు తక్కువతో, కాలుష్యం లేకుండా చుట్టుపక్కల వాతావరణాన్ని చల్లబరిచే ఇలాంటి స్మార్ట్ కూలింగ్ సిస్టమ్స్ మన దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా వస్తే రాబోయే రోజుల్లో ఎండ దెబ్బ నుండి సామాన్యులను కాపాడుకోవచ్చు..

# పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి

'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, జపాన్ దేశాలు రక్షణ రంగంలో మొట్టమొదటి సారిగా ఒక ఉమ్మడి ప్రాజెక్టుపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికతలో సరికొత్త భాగస్వామ్యం కోసం ఇరు దేశాల ఒక ఉమ్మడి విజన్‌ను ఆవిష్కరించాయని చెప్పారు. ఢిల్లీలో జరిగిన భారత్-జపాన్ 16వ వార్షిక సదస్సులో జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో కలిసి ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటనలు చేశారు. జపాన్? నాయకురాలు తన 'చెల్లెలు' అని మోదీ సంబోధించారు. "భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం భారత్‌కు విచ్చేసిన నా చెల్లెలు, జపాన్? ప్రధాని సనాయె తకాయిచికి స్వాగతం పలుకుతున్నా. ఆమె జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధాని, అలాగే దూరదృష్టి కలిగిన, ప్రజాదరణ పొందిన నాయకురాలు. ఆమె జపాన్‌లోని నారా ప్రిఫెక్చర్‌కు చెందినవారు. ఆ ప్రాంతం భారత్?, జపాన్ మధ్య ఉన్న ఉమ్మడి బౌద్ధ వారసత్వానికి ఒక కీలక కేంద్రంగా ఉంది. కొద్ది రోజుల క్రితం జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో, ప్రపంచ సంక్షోభ సమయంలో పరస్పర విశ్వాసమే మన అత్యంత విలువైన వ్యూహాత్మక ఆస్తి అని నేను చెప్పాను. గత కొన్ని దశాబ్దాలుగా, ఆటోమొబైల్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో భారత్?కు సహకారం అందించడంలో జపాన్ కీలక పాత్ర పోషిస్తోంది.



నేడు, ప్రధాని పర్యటనతో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో మేం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం."

**ఇరుదేశాల భాగస్వామ్యం మరింత బలోపేతం**

భారత్- జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. తమ టార్గెట్,? జపాన్ నుంచి భారత్?కు 10 ట్రిలియన్?ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. ఇక, దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోదీ అభిప్రాయపడ్డారు.

**'ఇంధన భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకున్నాం'**

మరోవైపు, ఆర్థిక భద్రత కోసం ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోదీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాం. అలాగే, నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీనిపై కూడా మేం కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించడంలో భారత్- జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా 'గోబర్ధన్' చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

# భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి గురువారం ఢిల్లీలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా మాట్లాడిన జపాన్ ప్రధాని, స్వేచ్ఛాయుత, సుసంపన్నమైన, నిబంధనల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభించిన కార్యక్రమాలు ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని సనాయే తకాయిచి అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ తనను "అందమైన చెల్లెలు"గా సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి వ్యాఖ్యానించారు. భారత్‌తో జపాన్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. ఇటీవల తాము ప్రకటించిన నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్" విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.

**కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు**




రక్షణ రంగంలోనూ ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరగనుందని జపాన్ ప్రధాని తెలిపారు. జపాన్ రక్షణ దళాలు, భారత నౌకాదళం కలిసి సంయుక్త విన్యాసాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఈ ఏడాది ముగిసేలోపు భారత్- జపాన్ విదేశాంగ, రక్షణ మంత్రుల 2o2 సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూూ)లో భారత్ సభ్యత్వానికి జపాన్ మద్దతు కొనసాగుతుందని కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. భారత భూగర్భ సర్వే సంస్థ, జపాన్ ఆర్గనైజేషన్ ఫర్ మెటల్స్ అండ్ ఎనర్జీ సెక్యూరిటీ మధ్య భూగర్భ శాస్త్రం, కీలక ఖనిజాల అన్వేషణలో సహకారానికి సంబంధించి ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజ వనరుల గుర్తింపు, అన్వేషణలో ఈ ఒప్పందం ఉపయోగపడనుంది.

ఔషధాలు, వైద్య పరికరాల రంగంలో సహకారం పెంపునకు మరో అవగాహన ఒప్పందం కుదిరింది. అలాగే భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖల మధ్య బ్యాటరీల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సంబంధించి మరో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ, స్వచ్ఛ ఇంధన రంగానికి ఇవి దోహదపడనున్నాయి. ఇక సహకార మంత్రిత్వ శాఖ, పశుసంవర్ధక శాఖలతో కలిసి బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి, వినియోగాన్ని విస్తరించేందుకు కూడా మరో అవగాహన ఒప్పందం కుదిరింది. ఇంధన భద్రత, గ్రామీణాభివృద్ధి, సుస్థిర రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఈ సహకారం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ద్వైపాక్షిక సమావేశానికి ముందు జపాన్ ప్రధానికి రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం లభించింది. అధికారిక స్వాగత కార్యక్రమంలో ప్రధాని మోదీ తన మంత్రివర్గ సహచరులు, ఇతర ఉన్నతాధికారులను జపాన్ ప్రధానికి పరిచయం చేశారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. పరస్పర విశ్వాసం ఆధారంగా ఏర్పడిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు అధికారులు తెలిపారు. జూలై 1 నుంచి 3 వరకు సనాయే తకాయిచి భారత్‌లో అధికారిక పర్యటన కొనసాగనుంది. ఈ సందర్భంగా జరిగిన 16వ భారత్--జపాన్ వార్షిక సదస్సులో ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సముద్ర భద్రత, కీలక సాంకేతిక రంగాలు, శక్తి భద్రతతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్, జపాన్ మధ్య సంబంధాలు శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరికత సంబంధాలపై ఆధారపడి ఉన్నాయి.

# అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ విరాళాల చోరీని ఆయన 'చందా చోరీ మెగా స్కాండల్'గా అభివర్ణించారు. ఈ ఘటనపై తక్షణమే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భక్తులు అయోధ్య రామయ్యకు సమర్పించిన వందలాది కోట్ల రూపాయల విరాళాలు చోరీ కావడాన్ని భారీ మోసంగా పేర్కొన్నారు. ఇది హిందూ విశ్వాసానికి, మతానికి, జీవన విధానానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణించారు. "శ్రీరాముడుని న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపంగా హిందువులు పూజిస్తారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై వచ్చిన ఆరోపణపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అలాంటి చోరీ ఆరోపణలను మరుగున పడేయడానికి అనుమతించడం రామయ్య భక్తులకు తీవ్రమైన అన్యాయం చేయడమే అవుతుంది. అయోధ్యలోని రామ మందిరంలో జరిగిన భారీ ఆర్థిక మోసం, దొంగతనం, విరాళాల దుర్వినియోగం వంటి దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి రావడం పట్ల లక్షలాది మంది భారతీయులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని తెలియజేయడానికే నేను మీకు (మోదీనుద్దేశించి) ఈ లేఖ రాస్తున్నాను. శ్రీరాముడిపై ఉన్న ప్రగాఢ విశ్వాసం, భక్తితో తమ కష్టార్జితాన్ని, జీవిత పొదుపును వెచ్చించి సమర్పించిన సామాన్య పౌరుల కానుకలను సిగ్గులేకుండా కొందరు దోచుకున్నారు. లక్షలాది మంది పవిత్రంగా భావించే రామ మందిరం పవిత్రతనే దెబ్బతీశారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కళ్ల ముందే అత్యంత వ్యవస్థీకృతమైన ఒక ముఠా పనిచేస్తోందని కొనసాగుతున్న ప్రాథమిక విచారణలో వెల్లడైంది. " అని ప్రధాని మోదీకి రాసిన లేఖలో కేసీ వేణుగోపాల్ తెలిపారు.



**'సీసీటీవీ ఫుటేజీని చెరిపేశారు'**

కానుకల లెక్కింపు సిబ్బంది సాధారణ నిఘాను తప్పించుకుని ప్రతిరోజూ పెద్ద మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలను దోచుకున్నారని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. మరోవైపు ఈ నేరపూరిత కార్యకలాపాల ఆనవాళ్లను చెరిపివేయడానికి 7 నుంచి 8 నెలల కీలకమైన సీసీటీవీ ఫుటేజీని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఈ దోపిడీ కేవలం కొందరు అవినీతి ఉద్యోగుల పని కాదని, పైఅధికారుల కుమ్మక్కుతో నడిపిన కుట్రని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అదే సమయంలో విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఫిర్యాదులను విస్మరించడం, ఉద్దేశపూర్వకంగా అణచివేయడం జరిగిందని మండిపడ్డారు. 2020-21లోనే లెక్కల్లో చూపని బంగారు, వెండి ఆభరణాలను అక్రమంగా తరలిస్తున్నారని హెచ్చరించిన ట్రస్ట్ మాజీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ మాటలను లెక్కజేయకుండా ఆయన్ను విధుల నుంచి తొలగించారని అన్నారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై జూన్ 13న ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, ఆ తర్వాత జూన్ 25న నమోదైన ఎఫ్ఐఆర్ కేవలం కంటితుడుపు చర్యగానే కనిపిస్తున్నాయని ఆరోపించారు.

**చిన్న చేపలనే అరెస్ట్ చేశారు : కేసీ వేణుగోపాల్**

"అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసులో ఇప్పటివరకు కేవలం డ్రైవర్లు, క్లర్కులు, అవుట్ సోర్సింగ్ క్యాషియర్ల వంటి చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు. కానీ ఈ బహిరంగ దోపిడీకి సహకరించిన వ్యవస్థాగత మద్దతు, బాధ్యులైన ఉన్నతాధికారుల వ్యవస్థ మాత్రం అలాగే ఉండిపోయింది. అపారమైన రాజకీయ, వ్యవస్థాగత ప్రభావం కలిగిన వ్యక్తులపై దర్యాప్తు చేయడానికి యూపీ ప్రభుత్వం నియమించిన సిట్‌కి తగిన సామర్థ్యం గానీ, వ్యవస్థాగత స్వతంత్రత గానీ లేవు. కోట్లాది రూపాయల ఈ నిధుల దుర్వినియోగానికి సూత్రధారులుగా ఉన్న పెద్ద చేపలను కాపాడుతూనే, మిగిలిన ఆధారాలను కూడా తుడిచిపెట్టేందుకు సిట్ దర్యాప్తును వాడుకుంటున్నారనే ఆందోళన పెరుగుతోంది. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అనేది 2020లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రజా ట్రస్ట్. కాబట్టి విరాళాల కుంభకోణంలో అత్యున్నత స్థాయి జవాబుదారీతనం అవసరం. అయోధ్య విరాళాలను భద్రంగా ఉంచడం, శ్రీరాముని పేరిట స్థాపించిన సంస్థ పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వ చిత్తశుద్ధి, సామర్థ్యంపై 140 కోట్ల మంది భారతీయులకు ఉన్న నమ్మకాన్ని పునరుద్ధరించడం ప్రభుత్వం, ప్రభుత్వాధినేతగా మీ (మోదీనుద్దేశించి) నైతిక బాధ్యత. అందువల్ల సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విరాళాల చోరీ కేసుపై ఒక ఉన్నత స్థాయి స్వతంత్ర సంస్థ ద్వారా నిష్పక్షపాతమైన దర్యాప్తు జరగాలి" అని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

## తుది దశకు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క కీలక అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో ప్రాంతీయ పోటీదారుల కంటే భారత్‌కు విశేష ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన 'ఇండో-జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్' కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ అత్యంత న్యాయబద్ధంగా, సమతుల్యంగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, భారత్‌కు సుంకాల పరంగా లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రస్తుతం మిగిలి ఉన్న ఆ ఒక శాతం అడ్డంకి అని ఆయన వివరించారు. తయారీ రంగంలో ప్రధాన పోటీదారులైన చైనా, ఆగ్నేయాసియా దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రాధాన్యత లభించాలని కోరుతున్నామని, దీనిపై అమెరికా సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చురుగ్గా కృషి చేస్తోందని తెలిపారు. 2025 ప్రారంభంలో ఈ సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాను ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సైతం ఈ ఒప్పందం తుది దశకు చేరుకుందని, కేవలం ఒక శాతం మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇటీవల వ్యాఖ్యానించారు. జూలై 24న అమెరికా తాత్కాలిక టారిఫ్ చర్యల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆలోపే తొలి విడత ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయంలో గురువారం బాంబు బెదిరింపు కలకలం రేపింది. బెంగళూరులోని ఇస్రో కేంద్రానికి ఈమెయిల్ ద్వారా వచ్చిన ఈ బెదిరింపు నకిలీదని పోలీసులు నిర్ధారించారు. దీంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఇస్రో కేంద్రంలోని చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కార్యాలయానికి ఈ బెదిరింపు మెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రాంగణాన్ని ఖాళీ చేయించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభ్యం కాలేదని అధికారులు స్పష్టం చేశారు. బాంబు బెదిరింపుపై పోలీసులు కేసు నమోదు చేసి, ఈ-మెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఇస్రో కార్యాలయంలో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దేశంలోని పలు కీలక సంస్థలకు ఇలాంటి నకిలీ బెదిరింపులు వస్తున్న నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. జూన్ 29న ఎన్ఐఏ, డీఆర్‌డీఓ వంటి సంస్థలకు బెదిరింపు ఈ-మెయిళ్లు పంపిన కేసులో ఢిల్లీ పోలీసులు ఘజియాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు. గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం, పొరుగు దేశాల్లో 35 శాతం వరకు పెరిగాయని మంత్రి గుర్తు చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, డీజిల్ ధర రూ. 95.20 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో భారీ మార్పులు?!

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షల విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో, ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో పరీక్షల నిర్వహణలో ఎదురైన పేపర్ లీకేజీలు, మూల్యాంకన లోపాలు వంటి తీవ్రమైన వివాదాల నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న పరీక్షా విధానంపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేవలం ఎంట్రన్స్ పరీక్షల మార్కులే కాకుండా, బోర్డు పరీక్షల మార్కులకు కూడా సమాన ప్రాధాన్యత లభిస్తుంది. ఎంట్రన్స్ పరీక్షల సిలబస్‌ను పాఠశాల పాఠ్యప్రణాళికకు అనుగుణంగా మార్చడం ద్వారా విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారు. విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువసార్లు పరీక్ష రాసే అవకాశం కల్పిస్తారు. పేపర్ లీకేజీల రిస్క్‌ను పూర్తిగా తగ్గించడానికి, క్రమంగా అడాప్టివ్ ఆన్ డిమాండ్ కంప్యూటర్ ఆధారిత పరీక్షల వైపు మళ్లనున్నారు. ప్రస్తుత విధానం ప్రకారం, మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తిగా నీట్, జేఈఈ ఎంట్రన్స్ స్కోర్‌లపైనే ఆధారపడి జరుగుతోంది. బోర్డు పరీక్షలు కేవలం అర్హత సాధించడానికి మాత్రమే పరిమితమయ్యాయి. ఈ క్రమంలో విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించడానికి,అనధికారిక విద్యాసంస్థల వ్యాప్తిని, కోచింగ్ సంస్కృతిని అరికట్టడానికి విద్యాశాఖ నియమించిన తొమ్మిది మంది సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ ఈ కీలక సిఫార్సులను సిద్ధం చేసింది. ఈ కమిటీ తన తుది నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించనుంది.

## సంపాదకీయం

# అంతరంగ జలం!

మనం ఆనకట్టలు కట్టాం, చట్టాలు చేశాం, నదుల శుద్ధి కార్యక్రమాలు చేపట్టాం.. అయినా నదులు చచ్చిపోతున్నాయి. చెరువులు చిన్నబోతున్నాయి. భూగర్భ జలాలు అంతర్థానమవుతున్నాయి. ఒక నిజం మనల్ని ఇప్పుడు ఆందోళనలో ముంచుతోంది. బహుశా మనం తప్పు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాం. నీరు కేవలం క్షీణిస్తున్న వనరు మాత్రమే కాదు, అదొక దర్పణం. మనిషిగా ఎంతదూరం దిగజారిపోయామో స్పష్టంగా చూపించే దర్పణం. గాలి, నీరు, సూర్యకాంతి –ఈ మూడూ మన జీవితానికి అవసరమని అందరికీ తెలుసు. అవి లేకుండా జీవితం ఉండదనీ తెలుసు. ప్రకృతి అందించిన పంచభూతాల్లో నీరు అత్యంత మూలాధారమనీ తెలుసు. శాస్త్రవేత్తలు ఇతర గ్రహాల్లో జీవముందా? అని వెతికేటప్పుడు ముందు నీటి ఆనవాలు వెతుకుతారు. ఎందుకంటే నీరంటే జీవం, జీవమంటే నీరు! భూమి ఉపరితలంలో 70 శాతం నీటితో నిండి ఉంది కాబట్టే ఇంత వైవిధ్యభరితమైన జీవ సమూహాలు మనుగడ సాగిస్తున్నాయి. నీటి చక్రం (వాటర్ సైకిల్) ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన వ్యవస్థ. సముద్రపు ఉప్పు నీటిని వర్షం, మంచురూపంలో మంచి నీటిగా మారుస్తుంది. నిప్పు తాకిన ప్రతిదాన్నీ దహిస్తుంది; కానీ నీరు తనలో కరిగే మలినాలతో తానే కలుషితమవుతుంది. ఇదే నీటిని మానవ ఆత్మకు అత్యంత సరైన ప్రతీకగా నిలిపే అంశం. నీటిలాగే మానవ ఆత్మ కూడా అత్యంత సున్నితమైనది, తాను నివసించే పరిసరాల ప్రభావానికి సులభంగా లోనయ్యేది. అనుకూల వాతావరణంలో దైవంగా వెలిగే సామర్థ్యం, ప్రతికూల వాతావరణంలో అసురత్వంగా మారే ప్రమాదం –రెండూ ఒకే ఆత్మలో నిద్రిస్తాయి. సత్యయుగంలో మానవ ఆత్మలు పరిపూర్ణంగా నిర్మలంగా ఉన్నప్పుడు –ఆలోచనలు, మాటలు, చేతలు అన్నీ అత్యున్నత నైతిక సూత్రాల మేరకు ఉన్నప్పుడు.. ప్రకృతి కూడా సహజంగా సమతులంగా ఉండింది. నదులు తమ గట్లు దాటలేదు. వర్షాలు భూమిని ముంచెత్తలేదు. సూర్యుడు, గాలి, మట్టి వినాశనం కాకుండా సమృద్ధిగా ఇచ్చాయి. ఆ సమతుల్యత యాదృచ్ఛికం కాదు, అది ప్రకృతిపై నేరుగా ప్రభావం చప్రించిన మానవ చైతన్యం!

అయితే మానవుడిలో అహంకారం, దురాశ పెరిగేకొద్దీ ప్రకృతి నైసర్గిక క్రమం దెబ్బతినసాగింది. మానసిక పతనం పర్యావరణ విధ్వంసంగా మారింది. అడవుల నరికివేత, పరిశ్రమల విష వ్యర్థాల విడుదల, అనియంత్రిత వినిమయవాదం, అదుపులేని జనాభా వృద్ధి.. ఇవన్నీ కలిసి విధ్వంసకరమైన అసమతుల్యతను సృష్టించాయి. కానీ ఇవి లక్షణాలు మాత్రమే. అసలు వ్యాధి లోపల ఉంది. విలువల క్రమంగా క్షీణించడం, మనస్సాక్షి మొద్దుబారడం, మనకంటే పెద్దదైన ఏదో ఒకదానికి బాధ్యత వహించే స్పృహ తొలగిపోవడం లాంటిది. మనం ఎప్పుడైనా భూమాతపట్ల కృతజ్ఞత వ్యక్తం చేశామా? పుట్టిన నాటినుంచి ఇప్పటి వరకు ఉచితంగా గాలి, నీరు, ఆహారం, సూర్యకాంతి ఇస్తూనే ఉన్న ఆమెకు ఒక్కసారైనా కృతజ్ఞత చెప్పామా? మనం ఆమెకు చేసిన హానికి క్షమాపణ అడిగామా? భారతదేశంలో ఇప్పుడు పరిస్థితి తీవ్రంగా ఉంది. చాలా ప్రాంతాల్లో ప్రజలకు శుద్ధమైన తాగు నీరు అందడం లేదు. ఇది జీవావసరాల్లో అతి ప్రాథమికమైనది. నీటి కొరతవల్ల అల్లర్లు జరుగుతున్నాయి. నదీ జలాల పంపిణీ వివాదాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపు పోరాటాలు చేస్తున్నాయి.

ఇప్పటికే భారత జనాభాలో 60 కోట్లకు పైగా ప్రజలు అధిక నీటి ఒత్తిడి ఉన్న ప్రాంతాల్లో జీవిస్తున్నారు. 2030నాటికి దేశంలో నీటి డిమాండ్ అందుబాటు కంటే రెండింతలు పెరుగుతుందని అంచనాలు చెబుతున్నాయి. ఆనకట్టలు కట్టే ఇంజనీర్లు, జల సంరక్షణ చట్టాలు చేసే శాసనకర్తలు, నదీ శుద్ధి పథకాలు రూపొందించే పాలకులు –వీళ్ళందరి కృషి అవసరమే; కానీ తగినంతగా చాలదు. ఇవాళ మనల్ని హెచ్చరిస్తున్న ప్రకృతి విపత్తులు (వరదలు, కరువులు, భూకంపాలు) కేవలం వాతావరణ మార్పుల ఫలితాలు మాత్రమే కాదు, మనం మన శక్తులన్నింటినీ ఎక్కడ వ్యయం చేస్తున్నామో తెలుసుకోమని ప్రకృతి ఇస్తున్న మేల్కొలుపు సంకేతాలు.

జలం అంటే కేవలం హెచ్2వో కాదు, అదొక జీవశక్తి, ఒక చికిత్సా సాధనం, ఒక పవిత్రమైన ఉనికి. కానీ ఆ సామర్థ్యం నెరవేరాలంటే మనం దాన్ని, మనల్ని మనం నిర్మలంగా ఉంచుకోవాలి. కలుషితమైన మనస్సు తన చుట్టూ ఉన్న పరిసరాలను కలుషితం చేయడానికి ఏదోక మార్గం వెతుకుతుంది, ఇది సత్యం. దీనికి విలోమం కూడా అంతే సత్యం.. విలువలతో జీవించే, చైతన్యంగా ఉండే మనిషి తన జీవాన్ని నిలిపే ప్రతిదాన్నీ సహజంగా రక్షిస్తాడు. పరిష్కారం అవసరం అయిన సమస్య ఏమిటంటే, నీటిలో కలిసిన మురికి మాత్రమే కాదు.. మనస్సులో పేరుకున్న మురికి కూడా. ఆనకట్టలకు మరమ్మతులు చేయడం అవసరమే; కానీ మనస్సాక్షికి మరమ్మతు చేయడం మరింత అవసరం. కొండల్లో నీటి వనరులను తవ్వడం అవసరమే; కానీ హృదయంలో కృతజ్ఞతను తవ్వడం మరింత అవసరం. ఒక్కొక్కరు రోజూ కొంత సమయం ప్రార్థనలో, ధ్యానంలో గడపడం, సానుకూల ఆలోచనలతో తమ అంతరంగాన్ని శుభ్రపరచుకోవడం.. ఇది చేయగలిగే అత్యంత సరళమైన, ప్రభావవంతమైన పర్యావరణ సంరక్షణ చర్య. నీరు భూమిపై జీవానికి మూలం అయినట్లే, మానవ చైతన్యం నాగరికతకు మూలం. ఆ మూలాన్ని శుద్ధంగా ఉంచుకున్నప్పుడే నదులు, చెరువులు, భూగర్భ జలాలు శుద్ధంగా ఉంటాయి. లేకుంటే, ఎన్ని ఆనకట్టలు కట్టినా, ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా.. నలుపు తెరపై తెలుపు రాసినట్లే, ఆ మార్పు శాశ్వతం కాదు! నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి మనం ముందుగా మనిషిని మార్చాలి. అది మనలో మనమే మొదలుపెట్టాలి. నీటి సంరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు.. ఇది ప్రతి వ్యక్తి అంతరంగ బాధ్యత. మనం ఒక్కో చుక్క నీటిని వృథా చేసేటప్పుడు, ఒక్కో కాలువను కలుషితం చేసేటప్పుడు.. మన ఆత్మలో ఒక్కో విలువను చంపుకుంటున్నాం. జలం మనకు జీవమిచ్చింది; ఇప్పుడు మనం దానికి జీవం ఇవ్వాల్సిన సమయం వచ్చింది. రేపటి తరానికి నదులు, చెరువులు, భూగర్భ జలాలు అందించాలంటే.. నేడు మన మనస్సులను నిర్మలంగా మార్చుకోవడం తప్పనిసరి. అంతరంగం మారితే అవతలం మారుతుంది. మనిషి మారితే ప్రకృతి మారుతుంది.. ఇదే జలం మనకు నేర్పుతున్న శాశ్వత సత్యం! నీటి చుక్కను కాపాడటమంటే భవిష్యత్తును కాపాడటం. ఆ చుక్కలోనే మన మనుగడ ఉంది. మన నాగరికత ఉంది. మన మానవత్వం ఉంది. అదే –అంతరంగ జలం!!

## పనికొచ్చే మాట



# మీ దృక్పథమే మీ సక్సెస్ రూట్

జీవితంలో సవాళ్లు, ఆటంకాలు ఎదురైనప్పుడు చాలామంది నిరాశకు లోనవుతుంటారు. అయితే, మన చుట్టూ ఉన్న పరిస్థితులకంటే, వాటిని మనం చూసే విధానమే మన సంతోషాన్ని, విజయాన్ని నిర్ణయిస్తుందని ప్రముఖ రచయిత వేన్ డయ్యర్ స్పష్టం చేశారు. "మీరు విషయాలను చూసే కోణాన్ని మారిస్తే, మీరు చూసే విషయాలే మారిపోతాయి," అన్నది డయ్యర్ చెప్పిన సక్సెస్ సూత్ర. జీవితంలో సానుకూల మార్పును కోరుకునే ప్రతి ఒక్కరికీ ఈ సూక్తి ఒక దిక్సూచి.

దృక్పథం మారితే.. అనుభవాలు మారుతాయి

సంతోషం, విజయం లేదా ప్రశాంతత అనేవి కేవలం బాహ్య పరిస్థితులపైనే ఆధారపడి ఉంటాయని చాలామంది భావిస్తుంటారు. కానీ, బాహ్య ప్రపంచంలో జరిగే పరిణామాలకంటే, వాటిని మనం ఎలా అర్థం చేసుకుంటున్నామనేదే కీలక పాత్ర పోషిస్తుంది. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారకపోయినా, మన వైఖరి, నమ్మకాలు, ఆలోచనా విధానాన్ని మార్చుకున్నప్పుడు ఆయా పరిస్థితులపై మనకున్న అవగాహన పూర్తిగా మారుతుంది. దీనివల్ల ఒక పెద్ద సవాలు కూడా అద్భుతమైన అవకాశంగా కనిపిస్తుంది. ఓటమి ఒక పాఠంగా మారుతుంది. సమస్యలే వ్యక్తిగత ఎదుగుదలకు పునాదిరాళ్లుగా నిలుస్తాయి. నిజమైన మార్పు ఎప్పుడూ మన అంతరంగం నుంచే మొదలవుతుందన్నది డయ్యర్ చెప్పిన మాటలోని అంతరార్థం.

ప్రతి ఒక్కరి జీవితంలోనూ కష్టాలు, నిరాశలు, అనిశ్చిత పరిస్థితులు ఎదురవుతూనే ఉంటాయి. బాహ్య పరిణామాలను మనం ఎల్లప్పుడూ నియంత్రించలేకపోవచ్చు, కానీ వాటికి మనం ఎలా స్పందిస్తున్నామనేది పూర్తిగా మన చేతుల్లోనే ఉంటుందని ఈ సందేశం నొక్కి చెబుతుంది. ఈ ఆలోచన మనుషుల్లో ఒక కొత్త నమ్మకాన్ని, బాధ్యతను పెంచుతుంది. ఎందరో విజేతలు తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని మార్చడానికి ముందే, తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని అడ్డంకులను అధిగమించారు. అందుకే ఈ సార్వత్రిక సత్యం అన్ని వయసుల వారికి, అన్ని రంగాల వారికి స్ఫూర్తినిస్తోంది.

ఎలా అలవర్చుకోవాలి?

వేన్ డయ్యర్ చెప్పిన సూక్తిని నిజ జీవితంలో అమలు చేయడానికి కొన్ని సులువైన మార్గాలు ఉన్నాయి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు, దీన్ని మరో కోణంలో చూడటానికి అవకాశం ఉందా?" అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. సమస్యల గురించి ఆలోచిస్తూ కూర్చోకుండా, పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. అపజయాల గురించి బాధపడటం మానేసి, వాటినుంచి పాఠాలు నేర్చుకోవాలి. మనకు లేని వాటి గురించి చింతించడం కంటే, ఉన్న వాటికి కృతజ్ఞత చూపే అలవాటును పెంచుకోవాలి. ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం ఉన్న వ్యక్తులతో స్నేహం చేయడం, విశాల భావాలతో ఉండటం వల్ల జీవితంపై ఒక ఆరోగ్యకరమైన అవగాహన ఏర్పడుతుంది. ఇది కాలక్రమేణా ఆత్మవిశ్వాసాన్ని, మానసిక దృఢత్వాన్ని పెంచుతుంది.

వ్యక్తిత్వ వికాసం, సానుకూల ఆలోచనా విధానం, ఆధ్యాత్మిక ఎదుగుదలపై వేన్ డయ్యర్ చేసిన ప్రసంగాలు, రాసిన పుస్తకాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేశాయి. ఆయన రాసిన 'యువర్ ఎరోనియస్ జోన్స్' పుస్తకం కోట్లాది ప్రతులు అమ్ముడుపోయి, ప్రపంచంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన పుస్తకాలలో ఒకటిగా నిలిచింది.


# రిఫైనరీ.. రక్షణ కవచం!



ఇంధన సంక్షోభాన్ని దేశాలు రెండు విధాలుగా అధిగమించగలుగుతాయి. ఒకటి –దౌత్యం, వైవిధ్యం, ఆర్థిక చర్యలను సమర్థంగా నిర్వహించడం ద్వారా, రెండు –అస్తవ్యస్తమైన వనరుపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం ద్వారా. 2026 హోర్మూజ్ జలసంధి సంక్షోభంలో భారత్ మొదటిమార్గంలో అత్యుత్తమ ప్రదర్శన చేసింది. అయితే రెండో మార్గంలో –అంటే మూల ఆధారపడికతను నిర్మూలించే దిశలో ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. హోర్మూజ్ జలసంధి మూతపడినప్పుడు భారత శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) అసాధారణమైన సాంకేతిక అనుకూల సామర్థ్యం ప్రదర్శించాయి. ముడి చమురు సరఫరా అస్తవ్యస్తమవగానే అమెరికా, అట్లాంటిక్ బేసిన్, పశ్చిమ ఆఫ్రికా, రష్యా, మరియు పశ్చిమాసియా భాగస్వాముల నుంచి ప్రత్యామ్నాయ ముడి చమురును వేగంగా ప్రాసెస్ చేయగలిగాయి. జలసంధి మూసివేత జరిగిన కొన్ని వారాల్లోనే హోర్మూజ్ యేతర వనరుల నుంచి ముడి చమురు దిగుమతి 55శాతం నుంచి 70 శాతానికి పెరిగింది. ఇది కేవలం కాగితంపై జరిగిన మార్పు కాదు.. ఒక దశాబ్దంపాటు జరిగిన ఊర్ధ్వ వైవిధ్యం (అప్‌స్ట్రీమ్ డైవర్సిఫికేషన్). అదే సమయంలో –రిఫైనరీ సాంకేతిక సామర్థ్యాల్లో నిర్మించుకున్న దిగువ వశ్యత (డౌన్‌స్ట్రీమ్ ఫ్లెక్సిబిలిటీ) ఫలితం. గత రెండు దశాబ్దాలలో భారత్ తన ముడి చమురు సరఫరాదారుల సంఖ్యను దాదాపు మూడు రెట్లు పెంచుకుంది. ప్రతి సరఫరాదారు విభిన్న సాంద్రత, సల్ఫర్ పరిమాణం, స్నిగ్ధత కలిగిన ముడి చమురు అందిస్తారు. కేవలం ఒకరకం ముడి చమురుకే అనుగుణంగా నిర్మించిన రిఫైనరీ సరఫరా అంతరాయాలకు హాని కలిగి ఉంటుంది. దేశీయ పరిశోధన, లోహ శాస్త్ర అభివృద్ధి, ప్రక్రియ ఆవిష్కరణ, కార్మికుల శిక్షణలో నిరంతరం పెట్టుబడులు పెట్టడం ద్వారా భారత రిఫైనింగ్ రంగం విస్తృత శ్రేణి ముడి చమురును ప్రాసెస్ చేయగలిగే సామర్థ్యాన్ని సంపాదించింది. ఈ సంక్షోభంలో ఆ సామర్థ్యమే భారత్‌ను రక్షించింది. ఇది ఏ దౌత్య ఏర్పాటుకంటే, ఏ సైనిక వ్యవస్థకంటే మరింత స్థిరమైన ఇంధన భద్రత సాధనమని ఈ సంక్షోభం నిరూపించింది.

ఎల్పీజీ కథనం ఈ విషయాన్ని మరింత స్పష్టంగా చెబుతుంది. హోర్మూజ్ మూతపడినప్పుడు ఎల్పీజీ సరఫరాకు అసలు అడ్డంకి దిగుమతి రేవుల వద్ద కాదు.. అందుబాటులో ఉన్న ముడి చమురునుంచి ఇప్పటికే ఉన్న రిఫైనరీలు ఎంత ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవనే పరిమితే అడ్డంకిగా నిలిచింది. ఎల్పీజీ నియంత్రణ ఉత్తర్వు కింద రిఫైనరీలను గరిష్ఠ ఉత్పత్తికి ఆదేశించారు. ఇంజనీర్లు రియల్ టైమ్‌లో ఫ్రాక్షనేషన్, క్రాకింగ్ యూనిట్లను సర్దుబాటు చేయడంతో ఐదు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి రోజుకు 35 వేల మెట్రిక్ టన్నులనుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది కేవలం గణాంకాల మార్పు కాదు.. ఇంజనీరింగ్ చర్య; సంవత్సరాల పెట్టుబడులు, ఆపరేటర్ శిక్షణ, ప్రక్రియ అవగాహనపై నిర్మించిన సంస్థాగత జ్ఞానం యొక్క ఆచరణాత్మక ఫలితం. సిఎస్ఐఆర్ నేషనల్ కెమికల్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు ఎప్పుడో మిథనాల్‌ను డైమిథైల్ ఈథర్ (డీఎంఈ)గా మార్చే దేశీయ సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఆ పైలట్ సాంకేతికతను పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ హై టెక్నాలజీ వేగంగా ఆమోదించి విస్తరణకు సిద్ధపరిచింది. ఇది ఏళ్ళ క్రితం జరిగిన శాస్త్రీయ పెట్టుబడి.. సంక్షోభ సమయంలో జాతీయ వ్యూహాత్మక ఆస్తిగా ఎలా మారుతుందో చూపించింది. పరిశోధన ప్రయోగశాలలు జ్ఞానాన్ని సృష్టిస్తాయి, ప్రభుత్వ సంస్థలు వ్యూహాత్మక అవకాశాలను గుర్తిస్తాయి, పరిశ్రమ ఆశాజనకమైన సాంకేతికతలను విస్తరిస్తుంది. ఇది ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ (ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్) ఎలా పని చేయాలో చెప్పే ఆదర్శ నమూనా. అయితే ఈ సంక్షోభం మరొక లోతైన సత్యాన్ని కూడా బయట పెట్టింది. రిఫైనరీని 40 దేశాల ముడి చమురు ప్రాసెస్ చేసేలా ఇంజనీరింగ్ చేయవచ్చు. కానీ ఎల్పీజీ మాత్రం 40 వేర్వేరు ప్రదేశాల నుంచి రాలేదు.. ఆ అణువు (మాలిక్యూల్) కేవలం కొద్ది గల్ఫ్, అట్లాంటిక్ బేసిన్ ఉత్పత్తిదారుల నుంచే వస్తుంది. కాబట్టి దీర్ఘకాలిక పరిష్కారం అదే దిగుమతి అణువును మరింత సమర్థంగా శుద్ధి చేయడంలో లేదు.. అది పని చేసే దేశీయ అణువును ఉత్పత్తి చేయడంలో ఉంది.

ఆ అణువు ఇప్పటికే అందుబాటులో ఉంది, భారత్ దాని ముడి వనరును అపారంగా కలిగి ఉంది. డైమిథైల్ ఈథర్ (డీఎంఈ) ఒక పరిశుభ్రంగా మండే వాయువు. ఎల్పీజీకి రసాయనికంగా చాలా దగ్గరగా ఉండటంతో నేరుగా ఇప్పటికే ఉన్న సిలిండర్లు, పైప్‌లైన్‌లలో మిశ్రమం చేయవచ్చు; కొత్త పంపిణీ వ్యవస్థ అవసరం లేదు. బొగ్గు వాయవీకరణ (కోల్ గ్యాసిఫికేషన్) ద్వారా సింగ్యాస్ మార్గంలో డీఎంఈ ఉత్పత్తి చేయవచ్చు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు కలిగిన దేశాల్లో ఒకటి. భారత ప్రమాణ బ్యూరో ఇప్పటికే ఎల్పీజీతో 20 శాతం డీఎంఈ మిశ్రమాన్ని ఆమోదించింది. ఒక ఇటీవలి పరిశ్రమ అంచనా ప్రకారం, బొగ్గు వాయవీకరణ ద్వారా 20 శాతం మిశ్రమం ఏటా సుమారు 63 లక్షల టన్నుల ఎల్పీజీ దిగుమతులను భర్తీ చేయగలదు. ఫలితంగా ఏటా దాదాపు రూ.34,000 కోట్ల విదేశీ మారక వ్యయం ఆదా అవుతుంది. ఇది చిన్న లాభం కాదు.. హోర్మూజ్ సంక్షోభం నేర్పిన పాఠాన్ని తీవ్రంగా తీసుకోవాల్సిన నిర్మాణాత్మక దిగుమతి తగ్గింపు ఇది. ఈ విషయంలో విధాన నిర్ణయం ఇప్పటికే జరిగింది. కేంద్ర కేబినెట్ రూ.37,500 కోట్ల పథకాన్ని ఆమోదించింది. పశ్చిమాసియా సంక్షోభాన్నే కారణంగా పేర్కొంటూ, 2030నాటికి ఏటా 100 మిలియన్ టన్నుల బొగ్గు వాయవీకరణ సాధించాలన్న లక్ష్యంతో. ఈ పథకం యంత్ర, ఉపకరణ వ్యయంలో 20 శాతం ప్రోత్సాహాన్ని అందిస్తుంది; బొగ్గు లింకేజ్ కాలాన్ని 30 ఏళ్ళకు పొడిగించింది. మూలధన ఇంటెన్సివ్ పరిశ్రమలకు పెట్టుబడి నిర్ణయాల కోసం అవసరమైన దీర్ఘకాల నిశ్చయత ఇది. కానీ ఇప్పుడు మిగిలింది అమలు మాత్రమే. భారత బొగ్గులో బూడిద పరిమాణం ఎక్కువగా ఉంటుంది. చైనా తన బొగ్గు–రసాయన పరిశ్రమను నిర్మించుకున్న పరిశుభ్రమైన బొగ్గుతో పోల్చితే ఇది సాంకేతిక సవాలు. దేశీయ వాయవీకరణ సామర్థ్యం ఈ పథకం లక్ష్యానికి చాలా దూరంలో ఉంది. ఆ అంతరాన్ని మూయడం ఇప్పుడు పారిశ్రామిక క్రమశిక్షణ, పెట్టుబడి ప్రశ్న, విధాన ఉద్దేశం ఇప్పటికే స్పష్టమైంది. హోర్మూజ్ సంక్షోభం నేర్పిన పాఠం ఏమిటంటే, భారత రిఫైనరీలు సిద్ధంగా ఉన్నాయి కానీ మిగతాదంతా మారకుండా ఉంచవచ్చు అని కాదు. దేశీయ సామర్థ్యం ఒకసారి నిర్మించుకుంటే అది శాశ్వత వ్యూహాత్మక ఆస్తిగా మారుతుందని, ఆ తదుపరి నిర్మాణానికి విధాన నిబద్ధత ఇప్పటికే కుదిరిందని.. అణువు వేరు అయినప్పటికీ, దాన్ని ఆయత్తం చేసుకోవడానికి అవసరమైన క్రమశిక్షణ రిఫైనరీలను ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించిన అదే క్రమశిక్షణ అని!! ■




పెద్ద లక్ష్యాల కోసం ఎప్పుడూ పెద్ద పెద్ద పనులే చేయనవసరం లేదు. చాలావరకు విజయం అనేది ఒక చిన్న అడుగుతోనే మొదలవుతుంది. పిల్లల చదువు కోసం లక్షల్లో దాచడం కష్టంగా అనిపించొచ్చు. కానీ రోజూ అదనంగా రూ.100 పొదుపు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. అదే మైక్రో-యాక్షన్ శక్తి! నేటినుంచే చిన్నగా మీ లక్ష్యాల వైపు అడుగులు వేయండి. తర్వాత వచ్చే ఉన్నతమైన ఫలితాలను చూసి మీరే ఆశ్చర్యపోతారు. గొప్ప చెట్టు ఒక్క చిన్న విత్తనం నుంచే మొదలవుతుంది --- అలాగే గొప్ప జీవితం కూడా ఒక్క చిన్న నిర్ణయం నుంచే మొదలవుతుంది. నేడు వేసే ఆ చిన్న అడుగే రేపటి మీ పెద్ద విజయానికి పునాది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# వెరైటీ వేలంవెర్రి!



మెక్సికో జలిస్కో రాష్ట్రంలోని లాగోస్ డి మొరెనో పట్టణంలో ఒక మిస్టీరియస్ విజిలాంటీ సంచలనం సృష్టిస్తున్నాడు. మోటార్‌సైకిల్ దొంగలను పట్టుకుని డక్ట్ టేప్‌తో వీధి లైట్ స్తంభాలకు కట్టేసి వదిలేస్తున్నాడు. స్థానికులు అతడిని "బ్యాట్‌మ్యాన్ ఆఫ్ లాగోస్ డి మొరెనో" అని పిలుస్తున్నారు. జూన్ 13న తొలి సంఘటన జరిగింది. ఒక వ్యక్తిని స్తంభానికి కట్టేసి, నుదుటిపై "దొంగ" అని రాశారు; పక్కనే దొంగిలించిన బైక్ కూడా ఉంది. అప్పటినుంచి ఇప్పటి వరకు ఇలాంటి ఐదు కేసులు నమోదయ్యాయి. పోలీసుల నిర్లక్ష్యానికి విసిగిపోయి ఈ స్వయంగా న్యాయం చేసే పని చేస్తున్నాడని నమ్ముతున్నారు. సోషల్ మీడియాలో ఇతన్ని సమర్థించేవారు, వ్యతిరేకించేవారు ఇద్దరూ ఉన్నారు. అధికారులు మాత్రం "చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దు" అని హెచ్చరిస్తున్నారు.

# సంజూ శాంసన్‌కు భారీ షాక్..!

# జట్టు నుంచి రిలీజ్?

కేరళ క్రికెట్ లీగ్ -2026 సీజన్ ముందు మొత్తం ఆరు ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. అయితే టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌ను 'కొచ్చి బ్లూ టైగర్స్' ఫ్రాంచైజీ వేలంలోకి విడిచిపెట్టి అందరిని షాక్‌కు గురిచేసింది. గత సీజన్‌లో కొచ్చి తరపున 6 మ్యాచ్‌లు ఆడిన 186.80 స్ట్రైక్ రేటుతో 368 పరుగులు చేశాడు. అయినప్పటికి అతడిని రిటైన్ చేసుకోలేదు. అతడి అందుబాటుపై స్పష్టత లేకపోవడంతో కొచ్చి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేసీఎల్ మూడో సీజన్ ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 5 వరకు జరగనుంది. ఈ సమయంలో భారత జట్టుకు ఎలాంటి టీ20 మ్యాచ్‌లు లేవు. సంజూ ప్రస్తుతం కేవలం టీ20 ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నందున, అతడు కేసీఎల్ వేలంలో పాల్గొనే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అంతేకాకుండా గత సీజన్‌లో శాంసన్‌ను రూ. 26.80 లక్షలకు కొచ్చి కొనుగోలు చేసింది. కొచ్చి తమ వేలం బడ్జెట్ (రూ. 50 లక్షలు)లో సగానికిపైగా సంజూ కోసమే ఖర్చు చేసింది. దీంతో కొచ్చి జట్టు తమ బడ్జెట్‌లో 50 శాతానికి పైగా మొత్తాన్ని ఆదా చేసినట్లైంది. అతడిని రిలీజ్ చేయడానికి ఇదొక కారణం కూడా కావచ్చు. సంజూతో పాటు కేరళ మాజీ కెప్టెన్ సచిన్ బేబీని కూడా ఫ్రాంచైజీ విడుదల చేసింది. మరో టీమిండియా




వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్-2026 నుంచి తప్పుకొన్నాడు. శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కారణంగా పంత్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.

## రంగారెడ్డి రైజర్స్‌ను చిత్తు చేసిన కరీంనగర్



తెలంగాణ ప్రీమియర్ లీగ్-2026లో కరీంనగర్ హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. గురువారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్‌ను 58 పరుగుల తేడాతో కరీంనగర్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కరీంనగర్ నిర్ణీత నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగుల భారీ స్కోర్ సాధించింది. మరోసారి వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ రాదేష్(37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 72) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతడితో పాటు హెచ్‌కే సింహా(60), చందన్ సహనీ(7 బంతుల్లో 17) రాణించారు. రంగారెడ్డి బౌలర్లలో తన్మయ్ జడ్డూ రెండు, త్యాగరాజన్, నితిన్ తలా వికెట్ సాధించారు. అనంతరం 231 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రంగారెడ్డి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులకే పరిమితమైంది. రైజర్స్ ఇన్నింగ్స్‌లో ఆధిత్య జవ్వాజీ(48), కరియప్ప(30) మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. కరీంనగర్ స్పిన్నర్ నారాయణ తేజ మూడు వికెట్లు పడగొట్టగా.. శుభమ్ శర్మ, దినేష్ తలా రెండు వికెట్లు సాధించారు.

## స్పోర్ట్స్

## శ్రీలంకలో టీమిండియా పర్యటన.. ఆగస్టు 15 నుంచి టెస్టు సిరీస్




**కొలంబో:** టెస్టు సిరీస్ కోసం టీమిండియా జట్టు శ్రీలంక లో పర్యటించనున్నది. ఆగస్టు 15 నుంచి 27వ తేదీ మధ్య ఇరు జట్లు రెండు టెస్టుల్లో తలపనున్నాయి. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్ నిర్వహిస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. గాలేలో తొలి టెస్టు, కొలంబోలో రెండో టెస్టును వేదికగా ఫిక్స్ చేశారు. ఆగస్టు 15వ తేదీన గాలే ఇంటర్నేషనల్ స్టేడియంలో తొలి టెస్టు ప్రారంభంకానున్నది. ఆగస్టు 23వ తేదీ నుంచి కొలంబో స్టేడియంలో రెండో టెస్టు ఆడనున్నారు. గతంలో రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో భారత్ ఓడిన విషయం తెలిసిందే. డబ్ల్యూటీసీ టైటిల్‌ను ఇండియా గెలవలేకపోయింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ రేసులో టీమిండియా జట్టు అయిదో స్థానంలో ఉన్నది. ఆ తర్వాత శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. ఇక నవంబర్-డిసెంబర్ నెలల్లో న్యూజిలాండ్‌లోనూ ఇండియా పర్యటించనున్నది. శుభమన్ గిల్ నేతృత్వంలోని భారత టెస్టు జట్టు ఇంగ్లండ్‌తో సిరీస్‌ను 2-2 తేడాతో డ్రా చేసుకున్నది. వెస్టిండీస్‌తో జరిగిన హోం సిరీస్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే గత ఏడాది స్వదేశీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ ఘోర పరాభవాన్ని చవిచూసింది. 2017లో చివరిసారి శ్రీలంకలో భారత్ పర్యటించింది. 9 ఏళ్ల గ్యాప్ తర్వాత లంకలో టీమిండియా టెస్టు సిరీస్ ఆడనున్నది. గత సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో గెలుచుకున్నది.



## ఊహించని రోజు రాబోతున్న ఆదర్శ కుటుంబం.. వర్కౌట్ అయ్యేనా?





టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఫ్యామిలీ స్టార్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న వెంకటేష్ ఈ వయసులో కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ముఖ్యంగా తన సినిమాలతో ఆడియన్స్ను అలరించడమే కాకుండా భారీ బ్లాక్ బాస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకుంటూ యంగ్ హీరోలను ఆశ్చర్యపరుస్తున్నారు. ముఖ్యంగా నేటితరం హీరోలకి పోటీ ఇస్తూ ఫ్యామిలీ జోనర్ ను ఎంచుకొని అటు ఫ్యామిలీ ఆడియన్స్ దగ్గరైన వెంకటేష్ మరో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ సినిమా ప్రకటించిన రోజు నుంచే అంచనాలు పీక్స్ కి చేరిపోయాయి. అలాంటిది ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో అప్డేట్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ లాక్ చేస్తూ వెంకటేష్ పోస్ట్ పంచుకున్నారు. ఈ మేరకు విక్టరీ వెంకటేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఆదర్శ కుటుంబం సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించారు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం అక్టోబర్ 2వ తేదీన ప్రతి ఒక్కరి ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి అంటూ సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తూ అంచనాలు పెంచేశారు.ఇకపోతే రిలీజ్ డేట్ ప్రకటించారు.. మరి ఆ రిలీజ్ డేట్ సమయం సరైనదేనా అనే కామెంట్లు అభిమానుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే అక్టోబర్ 2 గాంధీ జయంతి ..ఆరోజు మాత్రమే సెలవు. కానీ అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 20 వరకు దేవీ శరన్నవరాత్రుల సమయం.. ఆ సమయంలో మొత్తం హాలిడేస్ ఉంటాయి. ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సినిమాను చూడడానికి వీలుంటుంది. అలాంటిది ఈ సమయాన్ని ఉపయోగించుకోకుండా అక్టోబర్ 2న మాత్రమే రిలీజ్ చేయడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..అందుకే నిర్మాతలు విడుదల తేదీ పై పునరాలోచన చేయాలి అని కూడా కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం. మరి అభిమానుల అభిప్రాయాలను నిర్మాతలు దృష్టిలో పెట్టుకుంటారా ? లేక అదే రోజు విడుదల చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.త్రివిక్రమ్ - వెంకటేష్ కాంబినేషన్లో వస్తున్న ఆదర్శ కుటుంబం ఏకే 47 సినిమా విషయానికొస్తే.. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా మరొకవైపు ఈ సినిమా స్టోరీ పై కాపీ ఆరోపణలు వినిపిస్తూ ఉండడం గమనార్హం. వాస్తవానికి దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హాలీవుడ్ చిత్రాలను కాపీ కొడతారనే ఆరోపణలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఇక ఆయన రూపొందించిన ఎన్నో సినిమాలకు ఇలాంటి విమర్శలే



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com